Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మననేత్రం
Follow
పేజీలు 12

బుధవారం, 12 ఫిబ్రవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## జేఈఈ మెయిన్స్‌లో మనోళ్ల సత్తా

**దేశవ్యాప్తంగా 14 మందికి 100 పర్సంటైల్**

**వీరిలో తెలంగాణ నుంచి ఒకరు, ఏపీ నుంచి మరొకరు**



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (విజయక్రాంతి): నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) మంగళవా రం విడుదల చేసి న జేఈఈ మెయి న్స్ ఫలితాల్లో తెలంగాణ నుంచి బనిబ్రత మాజీ, ఏపీ నుంచి గుత్తికొండ సాయిమనోజ్ఞతో పాటు దేశ వ్యాప్తంగా మరో 12 మంది 100 పర్సంటైల్ సాధించారు. జేఈఈ మెయిన్స్ సెషన్ పేపర్- 1 (బీఈ/ బీటెక్)కు దేశవ్యాప్తంగా 618 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఆయా కేంద్రాల్లో - మిగతా 2వ పేజీలో

# పంచాయతీకి వేళాయె

**నేడో, రేపో నివేదికను హైకోర్టుకు సమర్పించనున్న బీసీ డెడికేషన్ కమిషన్**

**ఆ తర్వాత నోటిఫికేషన్!**

**మార్చి రెండోవారం నాటికి ప్రక్రియ పూర్తి?**




**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** రాష్ట్రం లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంది. సోమవారం తమ రిపోర్టును రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర్లు నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వానికి అందజేయగా.. నేడో, రేపో హైకోర్టుకు సమ ర్పించేందుకు సిద్ధమైంది. కమిషన్ తన నివేదికను హైకోర్టుకు అందజేసిన తర్వాత.. పంచాయతీ ఎన్నికల ప్రకటన రానున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను తేల్చేందుకు హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబర్ నాలుగో తేదీన డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పా టు చేసింది. ఈ క్రమంలో బీసీ సంఘాల నుంచి వినతులు, బహిరంగ విచారణ, కులగణన రిపోర్టుతో పాటు ప్రభుత్వ శాఖల నుంచి గణాంకాలను క్రోడీకరించిన కమిషన్.. నివేదికను సిద్ధంచేసింది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ, నోటిఫిషన్‌ను జారీచేయనుంది.

**మూడోవారంలో షెడ్యూల్..**

సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 50శాతం మించకుండా డెడికేటెడ్ కమిషన్ తన రిపోర్టులో రిజర్వేషన్లను సిఫార్సు చేసినట్లు తెలిసింది. దీంతో ఈ నివేదికలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు ఉండకపోవచ్చు. ఒకవేళ ఏమై నా న్యాయపరమైన చిక్కులు ఉన్నా.. వాటిని సవరించుకొని ఫిబ్రవరి మూడో వారంలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చేనెల 21వ తేదీ నుంచి పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. ఆ తర్వాత మూల్యాంకనం ప్రారంభం అవుతుంది. అంటే మే వరకు టీచర్లు అందుబాటులో ఉండే అవకాశం లేదు. దీంతో సిబ్బంది కొర త ఏర్పడుతుంది కాబట్టి.. 10 పరీక్షల ముం దే ఎన్నికలను ముంగించాలని ప్రభు త్వం భావిస్తోంది. అందుకే మార్చి పదో తేదీలోపు ఎన్నికలను ముగించి.. ఆ తర్వాత పదో తరగతి పరీక్షలను నిర్వహించాలనుకుంటోంది.

**ఇదే మంచి తరుణం..**

ప్రభుత్వం ఇప్పటికిప్పుడు పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి వ్యవస్థాపరమైన కారణాలతో పాటు రాజకీయ కారణం కూడా ఉంది. ప్రభుత్వం ఇప్పటివరకు మూడు విడతలుగా రైతుభరోసాను విడుదల చేసింది. రైతులకు నేరుగా లబ్ధి జరిగింది. ఖాతాలో నగ దు జమతో రైతులు సంతోషంగా ఉన్నట్లు సర్కారు భావిస్తోంది. ఇప్పుడు ఎన్నికలకు వెళ్లడం ద్వారా వారి అభిమానాన్ని చూరగొనాలన్న వ్యూహంతో అడుగులు వేస్తోంది. రైతు భరోసా అంశాన్ని ఎన్నికల్లో అస్త్రంగా మలుచుకోవాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లోని రైతు కుటుంబాలను ఆకర్షించేందుకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దోహదపడుతాయని సర్కారు భావిస్తోంది. అందుకే ఇంతకన్న మంచితరుణం ఉండబోదనేది సర్కారు యోచన.

**ఆరు విభాగాలుగా రిజర్వేషన్లు..**

రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర్లు నేతృత్వంలోని – మిగతా 2వ పేజీలో

## ఉప ఎన్నికలు ఖాయం

**స్టేషన్‌ఘన్‌పూర్‌లో రాజయ్య గెలుస్తాడు..**
**మాజీ సీఎం, పార్టీ అధినేత కేసీఆర్**



**సిద్దిపేట, ఫిబ్రవరి 11:** అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బీఫామ్‌తో గెలిచిన నలుగు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఆ నాలుగు నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరగడం ఖాయమని మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులతో అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తన అనుచరులతో కేసీఆర్‌ను మార్కుక్ మండలంలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కలిశారు. రాజయ్య అధ్వర్యంలో ధర్మసాగర మాజీ జడ్పీటీసీ కిర్తి వేంకటేశ్వర్లు మరి కొంతమంది కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఆ నియోజకవర్గంలోని ప్రజలు ఓట్ల ద్వారా బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలల్లో వ్యతిరేకత వచ్చిందని, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పాలనే కోరుకుంటున్నారని పార్టీ కార్యకర్తలతో అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి ఓడిపోయి రాజయ్యనే ఎమ్మెల్యేగా గెలుస్తాడని చెప్పారు. ఈ సందర్భంగా తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.. ఈ నెల 15న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి పార్టీలో చేరికలు ఉంటాయని తెలిపారు.

## వర్గీకరణతో న్యాయం

**మాదిగలు, ఉప కులాలకు మేలు చేయాలనేదే లక్ష్యం**
**బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం**
**ఎస్సీలను నాలుగు గ్రూపులుగా విభజించాలి**
**నివేదికలోని లోటుపాట్లను సవరించాలి.. సీఎంకు మందకృష్ణ వినతి**
**ముఖ్యమంత్రికి సోదరుడిగా అండగా ఉంటానని వెల్లడి**
**మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితోనూ భేటీ**



**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** రాజకీయ ప్రయోజనాలకు అతీ తంగా మాదిగ, మాదిగ ఉప కులాలకు మేలు చేయాలని, న్యాయం జరగాలనే మంచి లక్ష్యంతో తెలంగాణ ప్రభు త్వం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నా రు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై న్యాయపం మైన చిక్కులు రాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకున్నదని సీఎం తెలిపారు. వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడంతో సీఎం రేవంత్‌రెడ్డిని మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కలిశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సీఎం రేవంత్‌రెడ్డి కమి ట్‌మెంట్‌ను కృష్ణ మాదిగ అభినందించారు. వర్గీకరణ ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి – మిగతా 2వ పేజీలో

## ఘోర ప్రమాదం

**కుంభమేళాకు వెళ్లొస్తూ ఏడుగురు హైదరాబాదీల దుర్మరణం**

**మధ్యప్రదేశ్‌లో మినీ బస్సును ఢీకొన్న లారీ**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి**
**ప్రమాద ఘటన దురదృష్టకరం: కిషన్‌రెడ్డి**
**దుర్ఘటన కలచివేసింది: బండి సంజయ్**



**మేడ్చల్, ఫిబ్రవరి 11/మేడిపల్లి:** ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు దుర్మరణం చెందారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును రాంగ్ రూట్‌లో వచ్చిన సిమెంట్ లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్న ట్టు తెలుస్తున్నది. మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్ జిల్లా సిహోరా సమీపంలో వంతెన మీద మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. లారీ వేగంగా వచ్చి ఢీకొన డంతో మినీ బస్సు తునాతునకలై కొన్ని భాగాలు బ్రిడ్జి కింద పడ్డాయి. బస్సులో మొత్తం 14 మంది ఉండగా ఏడుగురు మృతిచెందారు. మిగిలిన వారికి తీవ్రగాయాలయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వీరు సిహోరా ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్నారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా మొదట ఆంధ్రప్రదేశ్ వాసులుగా భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలను బట్టి హైదరాబాద్ నగరంలోని నాచారం ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. మృతుల్లో నాచారం కార్తికేయ నగర్‌కు చెందిన రాంపల్లి రవికుమార్(56), బోరంపేట సంతోశ్(47), సురకంటి మల్లారెడ్డి (64), నాచారం శ్రీరామ్‌నగర్‌కు చెం దిన కల్మూరి రాజు(38), నాచారం రాఘవేంద్రనగర్‌కు చెందిన సోమ వరం శశికాంత్(38), మూసారం బాగ్‌కు చెందిన ఆనంద్(47), తార్నాక గోకుల్ నగర్‌కు చెందిన టీవీ ప్రసాద్(55) – మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 12 ఫిబ్రవరి, 2025

# పంచాయతీకి వేళాయే

(మొదటి పేజీ తరువాయి)

డెడికేటెడ్ కమిషన్ తన 700 పేజీల రిపోర్టులో పాత రిజర్వేషన్లనే సిఫా ర్సు చేసింది. ఆరు రకాలుగా రిజర్వేషన్లను విభజించింది. వార్డు సభ్యుడు, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, జెడ్పీచైర్మన్ విభాగాల్లో కమిషన్ రిజర్వేషన్లను సూచించింది. ఈ ఆరు విభాగాల్లో కలిపి.. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 17శాతం, ఎస్టీలకు 10శాతం పోనూ మిగతా 23శాతం రిజర్వేషన్లను బీసీలకు సిఫార్సు చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో బీసీలు 56శాతం ఉన్నారని ఇటీవల కులగణన సర్వే నివేదిక చెప్పింది. ఈ క్రమంలో రాష్ట్రంలో తాము బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అయితే 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అడ్డొస్తున్నాయి. బీసీలకు 42 శాతం అమలు చేస్తే.. రిజర్వేషన్లు 50 శాతం పరిధి ని దాటిపోతాయి. అందుకే 42శాతం అ మలు చేయడం అనేది ప్రభుత్వానికి న్యా యపరంగా ఈ ఎన్నికల్లో సాధ్యం కాదు. అందుకే పార్టీ పరంగా 42శాతం అమలు చేయాలని కాంగ్రెస్ చూస్తోంది. ఇలాచేయ డం వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు ఉంటుంది. ఇప్పటికే రిజర్వేషన్లపై కేంద్రానికి సిఫార్సు చేసినందున ఆ అంశం సెంట్రల్ పరిధిలోకి వెళ్లింది. దీని ద్వారా బీజేపీని ఇరుకున పెట్టే వ్యూహంతో సర్కారు ముందుకు వెళ్తోంది. బీఆర్ఎస్ కూడా అనివార్యంగా అమలుచేయాల్సి ఉం టు ంది. తద్వారా తమ వల్లే ఈ రిజర్వేషన్లు అమలు అయినట్లు ప్రచారం చేసుకోవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.

# ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. చికిత్స పొందుతున్న వారిలో చైతన్యపురికి చెందిన నవీన్ చారీ, కార్తికేయ నగర్‌కు చెందిన శ్రీరామ్ బాలకృష్ణ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

**నాచారంలో విషాదఛాయలు**

ప్రమాద వార్త తెలియగానే నాచారంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరంతా స్నేహితులని, మినీ బస్సు మాట్లాడుకుని వెళ్లారని స్థానికులు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తున్నారు. మృతదేహాలను హైదరాబాద్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు.

**ప్రమాద ఘటన దురదృష్టకరం: కిషన్‌రెడ్డి**

ఈ ప్రమాద ఘటన దుదదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులను కిషన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. మధ్యప్ర దేశ్ ప్రభుత్వంతో మాట్లాడి మృతుల కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి ఆయా కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు.

**జబల్‌పూర ఘటన కలచివేసింది: బండి సంజయ్**

జబల్‌పూర్ ఘటన తనను కలిచివేసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జబల్‌పూర్ కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి క్షతగాత్రులకు సహాయ, సహకారాలు అందించాలని ఆదేశించారు. ఈ ఘటనపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**మెరుగైన వైద్యం అందించాలి: ముఖ్యమంత్రి**

జబల్‌పూర్ రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు మృతిచెంది నట్లు సమాచారం అందటంతో వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

# నైపుణ్య శిక్షణలో సహకరిస్తాం

**టీహబ్, టీవర్క్స్ వంటి సంస్థల ఏర్పాటుకు సాయం..**

**బహ్రెయిన్ దేశ ప్రతినిధులతో ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** నైపుణ్య శిక్షణలో బహ్రెయిన్ దేశానికి సహకరిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నా రు. స్కిల్స్ యూనివర్సిటీ, అంకుర సంస్థల ఆవిష్కరణ కేంద్రంగా ఉన్న టీహబ్, టీవర్క్స్ లాంటి సంస్థలను బహ్రెయిన్‌లో ఏర్పాటు చేసేందుకు సహకారం అందిస్తామన్నారు. మంగళవారం సచివాలయంలో బహ్రెయిన్ రాయబారి అబ్దుల్ రహమాన్ అల్ గావుద్, బహ్రెయిన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలిశారు. నైపుణ్య శిక్షణలో తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేయగా.. మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. తనను బహ్రెయిన్ పర్యటనకు రావాల్సిందిగా రాయబారి కోరడంపై శ్రీధర్‌బాబు ధన్యవాదాలు తెలిపారు. బహ్రెయిన్ చాంబర్ ఆఫ్ కామర్స్ విద్య, ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులతో ముందుకు రావాలని మంత్రి ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో కూడా అపార అవకాశా లున్నాయని తెలిపారు. హైదరాబాద్ నైపుణ్యం ఉన్న ప్రతిభావంతుల కేంద్రమని వివరించారు. ప్రపంచ దేశాలకు సరఫరా అవుతున్న వ్యాక్సిన్లలో 40 శాతం హైదరాబాద్‌లో తయారవుతున్నట్లు చెప్పారు. ఏఐలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచేందుకు 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో బహ్రెయిన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అల్ కూహెజీ, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన చీప్ లిక్కర్ !

**మద్యం సేవిస్తూ దినసరి కూలీ మృతి**

**గద్వాల క్రైం, ఫిబ్రవరి 11:** వైన్ షాపు పర్మిట్ రూమ్‌లో చీప్ లిక్కర్ తాగుతూ ఓ దినసరి కూలీ అక్కడికక్కడే చనిపోయాడు. ఈ ఘట న మంగళవారం సాయంత్రం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగింది. గద్వాల మండల పరిధిలోని చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన దినసరి కూలీ దౌలత్‌పీర్ (50) మంగళవారం గద్వా ల కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న వరలక్ష్మి వైన్‌షాపులో చీప్ లిక్కర్ (డీకే బ్రాండ్) క్వార్టర్ బాటిల్‌ను కొనుగోలు చేశాడు. పర్మిట్‌రూమ్‌లోకి వెళ్లి తాగుతూ కిందపడి కాళ్లు, చేతులు కొట్టుకుంటూ మృతి చెందాడు. పోలీసులు మద్యం నమూనాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుడి భార్య అన్ను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా, కూలీ దౌలత్‌పీర్ మరణానికి కల్తీ మద్యమే కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాలో కొందరు నకిలీ మద్యం తయారు చేసి దుకాణాలకు సరఫరా చేసిన ఘటనలు గతంలో వెలుగుచూశాయి. కే.టీ.దొడ్డి మండల పరిధిలోని పాతపాలెం గ్రామానికి చెందిన కొందరు నకిలీ మద్యం తయారు చేసిన ఘటనపై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# వర్గీకరణతో న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సోదరుడిగా అండగా ఉంటానని కృష్ణ మాదిగ ఈ సంద ర్భంగా అన్నారు. వర్గీకరణలో ఉన్న కొన్ని లోటుపాట్లను సవరించాలని, గతం లో ఎస్సీలకు ఏబీసీడీలుగా ఉన్న మాదిరిగానే నాలుగు గ్రూప్‌లు కొనసాగించాలని, మూడు గ్రూప్‌లు చేయడం వల్ల అందరికి న్యాయం జరగదని సీఎంకు కృష్ణ మాదిగ విన్నవించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించడం, క్యాబినెట్ సబ్‌కమిటీతో పాటు న్యాయ కమి షన్ వేశామన్నారు. నివేదికలను వేగంగా తీసుకుని క్యాబినెట్‌లో చర్చించామని అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ఆమోదించామని తెలిపారు. దీనివల్ల ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. వర్గీకరణకు తీర్మానం చేయాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. సమస్యలు, అభ్యంతరాలను క్యాబినెట్ సబ్‌కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణ మాదిగకు సీఎం సూచించారు. సీఎం సూచనల మేరకు వర్గీకరణ మంత్రివర్గ సబ్‌కమిటీ చైర్మన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోనూ మంద కృష్ణ మాదిగ భేటీ అయ్యారు. వర్గీకరణ నివేదికలో ఉన్న లోటుపాట్లకు సవరణ చేయాలని వినతిపత్రం అందజేశారు.

**లోపాలను సవరించాలి: మంద కృష్ణ మాదిగ**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం జరుగుతోందని, వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు మంద కృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారని, ఇందులో సీఎం భాగస్వామి అయ్యారని, ఎన్నో సందర్భాల్లో రేవంత్‌రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా ఉన్నారని కృష్ణ మాదిగ గుర్తు చేశారు. భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదిక ను రాష్ట్ర ప్రభుత్వం జాప్యం లేకుండా ఆమోదించిందని తెలిపారు. అయితే రిజర్వేషన్ శాతం విషయంలో కొన్ని లోపాలున్నాయన్నారు. కులాల చేర్పులు, మార్పుల్లో లోటుపాట్లు ఉన్నాయని సీఎంకు వినతిపత్రం అందజేసినట్లు కృష్ణ మాదిగ చెప్పా రు. 'ఎస్సీ కులాల్లో అత్యధికంగా 62 శాతం జనాభా ఉన్న మాదిగలకు అన్యాయం జరిగింది. ఎస్సీ జనాభాలో రెండో స్థానంలో ఉన్న మాలలకు జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణ చేసినట్లుగానే ఎస్సీలను ఏబీసీడీగా వర్గీకరణ చేయా లి. కానీ, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఎస్సీలను మూడు గ్రూప్‌లుగానే విభజన చేసింది. రిజర్వేషన్ల కేటాయింపు, ఏ కులాలను ఏ గ్రూప్‌లలో చేర్చాలనే విషయంలో అంశంపై శాస్త్రీయతను పాటించలేదు. గ్రూప్ ఉన్న కులాలకు వెనుకబాటుతనం ప్రాధాన్యతగా తీసుకుని 1 శాతం కేటా యించారు. ఎస్సీల్లో అతిపెద్ద జనాభా సంఖ్య 62 శాతం ( 32,33,642) ఉండి, అన్ని రంగాల్లో వెనకబడి ఉన్న మాదిగలకు 9 శాతమే కేటాయించారు. రెండో స్థానంలో 29 శాతం (15,27,143) ఉన్న మాలలకు 5 శాతం కేటాయించారు. జనాభాలో మూడో స్థానంలో ఉన్న నేతకాని కులానికి మహర్, హెూలియదాసరి వంటి మరికొన్ని కులాలను కలిపి మూడో గ్రూప్ -3గా ఏర్పాటు చేయాలి. ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో ప్రయోజనాలు పొందిన మాల, ఇతరులను గ్రూప్-4 గా ఏర్పాటు చేయాలి. చేవెళ్ల డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ 15 శాతం నుంచి 18 శాతానికి రిజర్వేషన్లు పెంచి వర్గీకరణ అమలు చేయాలి ' అని సీఎంను కోరినట్లు కృష్ణ మాదిగ చెప్పారు. ఎస్సీ వర్గీకరణలో ఉన్న లోటుపాట్లను సీఎం రేవంత్‌రెడ్డి సరిదిద్దుతారని భావిస్తున్నామని, అందుకు సీఎం కూడా సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో జరిగిన భేటీల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కే కేశవరావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్, బీసీ నాయకులు పృథ్వీరాజ్ యాదవ్, సీనియర్ జర్నలిస్టు సయ్యద్ ఇస్మాయిల్, తెలంగాణ విఠల్, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు దీపక్‌కుమార్, ప్రొఫెసర్ జాడి ముసలయ్య, హెూలియదాసరి అధ్యక్షులు జహింగీర్, వెంకటేష్ తదితరులున్నారు.

# కేసీఆర్ లేని లోటు తెలుస్తోంది!

**పాలనతో నష్టపోయామన్న భావనలో ప్రజలు**

**దగ్గర్లోనే ప్రభుత్వంపై జనాలు తిరగబడే రోజులు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** కేసీఆర్ సీఎంగా లేని లోటు ప్రజలకు తెలిసిందని,ఆయన ముఖ్యమంత్రిగా లేకపోవడంతో ఎంతో నష్టపోయామని వారు భావి స్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో మంగళ వారం నిర్వహించిన ఖమ్మం జిల్లా నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కేటీఆర్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన రోజుల వేడుకలకు హాజరయ్యేందుకు హెలి కాప్టర్లను ఉపయోగిస్తున్న మంత్రులు.. ఖమ్మం వరదలప్పుడు మాత్రం వాటిని పంపలేదని ఆరోపిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతగానితనం వల్ల ఓకుటుంబం వరదల్లో కొట్టుకు పోయిందని విమర్శించారు. డిప్యూటీ సీఎంతో కలిసి ఖమ్మంలో జిల్లాలో ముగ్గురు మం త్రులు ఉన్నప్పటికీ వాళ్ల వల్ల వరద సమయంలో పైసా ప్రయోజనం జరగలేదని దు య్యబట్టారు. రాష్ట్రంలో ఏ పనికి సంబంధించిన కాంట్రాక్టు అయినా ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతుందని ఆరోపించా రు. కాంట్రాక్టు మంత్రి, ఆయన కమిషన్ల కోసమే ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం 30 శాతం కమిష న్లు తీసుకొని పనులు చేస్తున్నారని సొంత ఎమ్మెల్యేనే చెప్తున్నారన్నారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే ఖమ్మంలో పర్యటిస్తానన్నారు.

# రెప్పపాటైనా పవర్ కట్ ఉండొద్దు

**విధుల్లో అప్రమత్తత తప్పనిసరి**

**మార్చి 1 నాటికి కొత్త సబ్‌స్టేషన్లు**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్‌శాఖ సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలో రెప్పపాటైనా పవర్ కట్ కాకుండా చూడాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ సరఫరా అంశం సున్నితమైన అంశమని, సరఫరాను నిత్యావసర వస్తువుగా పరిగణించాలని సూచించారు. క్షేత్రస్థాయి లో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. ఒకచోట సమస్య వస్తే కిందిస్థాయి సిబ్బంది వెంటనే పైస్థాయి అధికారులకు సమాచారం అందించాలని, వారు వారి ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయా లని సూచిం చారు. హైదరాబాద్ వంటి మహానగరంలో ఎమర్జెన్సీ వాహనాలు అందుబాటు లో ఉంచిన ట్లుగానే, ఆ సేవలను గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించాలని పిలుపునిచ్చారు. మార్చి 1 నాటికి రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్‌శాఖలో బాగా పనిచేసే వారికి ప్రోత్సాహక అవార్డులు ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన టోల్‌ఫ్రీ నంబర్ 1912కు విస్తృత ప్రాచుర్యం కల్పించాలన్నారు. సమావేశంలో ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పూర్తయ్యే వరకు పనులు ఆపండి

**ప్యారానగర్ డంపింగ్ సెంటర్‌పై హైకోర్టు ఆదేశాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదాల మండలం ప్యారానగర్‌లో డంపింగ్ సెంటర్‌కు చెందిన భూములపై ప్రభుత్వ సర్వే మూడు రోజుల్లో పూర్తవుతుందని అధికారులు చెబుతున్న నేపథ్యంలో ఆ సర్వే నివేదిక వచ్చే వరకు పనులు ఆపాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. డంపింగ్ సెంటర్ ఏర్పాటు చేయబోయే భూములపై అభ్యంతరాల నేపథ్యంలో ఈ ఉత్తర్వులు ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. సర్వే సమయంలో భూవివాదం వస్తే, ప్రభుత్వం వివా దాన్ని తేల్చలేదని, అది సివిల్ వివాదం అవుతుందని అభిప్రాయపడింది. ప్యారా నగర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటుకు 86.13 ఎకరాల ప్రైవేటు భూమిలో చదును చేసే పనులు జరుగుతున్నాయని, వాటిని నిలిపివేయా లంటూ రమాదేవి సహా ఆరుగురు వేసిన వ్యాజ్యంపై మంగళవారం జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి విచారణ చేప ట్టారు. పిటిషనర్ల తరఫు న్యాయ వాది తన వాదనలు వినిపిస్తూ.. పనుల విషయంలో గతంలో హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పిటిషనర్ల చెందిన భూముల సాగవుతున్న పంటలతో పాటు అటవీ భూముల్లోని చెట్లు, పొదలను నరికివేస్తున్నారని వివరించారు. డంపింగ్ యార్డు ఏర్పాటును స్థానికులతోపాటు దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అథారిటీ సైతం వ్యతిరేకిస్తోందని తెలిపారు. అక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటైతే పక్షుల తాకిడి ఎక్కువ ఉంటుందని, తద్వారా ఎయిర్‌క్రాఫ్ట్‌లు, జెట్లు ప్రమాదాలకు గుర య్యే ఆస్కారం ఉంటుందని ఎయిర్‌ఫోర్స్ అథారిటీ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నదని వెల్లడించారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి తన వాదనలు వినిపిస్తూ.. ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూము ల్లో ప్రభుత్వం ఎలాంటి పనులు చేపట్టడం లేదన్నారు. రెవెన్యూ శాఖ కేటాయించిన 15.2 ఎకరాల్లో మాత్రమే పనులు జరుగుతున్నాయని వివరించారు. నర్సాపూర్ ప్రధాన రహదారి నుంచి వ్యర్థాల నిర్వహణ కేంద్రం వరకు అటవీ శాఖకు చెందిన ప్రాంతంలోనే సర్కార్ రోడ్డు నిర్మించిందన్నారు. ఆయా పనులకు అటవీ శాఖ నుంచి అనుమతులు సైతం ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పనులపై సర్వే మూడు రోజుల్లో సర్వే పూర్తవుతుందన్నారు. ఇరుపక్షాల వాదనల తర్వాత న్యాయమూర్తి స్పందిస్తూ.. సర్వే మూడు రోజుల్లో సర్వే పూర్తవుతుందని అధికారులు చెప్తున్నందున, అప్పటివరకు పనులు చేపట్టవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించి.. పిటిషన్‌పై విచారణను మూసివేసింది.

# జేఈఈ మెయిన్స్‌లో మనోళ్ల సత్తా

(మొదటి పేజీ తరువాయి)

12,58,136 మంది పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ పేపర్ -2 (బీఆ ర్క్/ బీ ప్లానింగ్) ఫలితాలను తర్వాత వెల్లడిస్తామని ఎన్టీఏ ప్రకటించింది.

**స్కోర్ కార్డు డౌన్‌లోడ్ ఇలా..**

అభ్యర్థులు స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకునేందుకు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు జనవరి 22, 23, 24, 28, 29వ తేదీల్లో జేఈఈ మెయిన్స్ సెషన్ -1 పరీక్ష జరిగింది. ఏప్రిల్ 1 నుంచి 8 వరకు జేఈఈ మెయిన్స్ సెషన్ -2 కు పరీక్షలు జరగనున్నాయి. దరఖాస్తులకుఈ నెల 25 వరకు గడువు ఉంది. మొదటి విడతలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్ష రాస్తుంటారు. ఈ రెండింటిలో సాధించిన ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని ర్యాంకుల కేటాయింపు ఉంటుంది. తర్వాత రిజర్వేషన్లకు అనుగుణంగా దేశవ్యాప్తంగా 2.50 లక్షల మంది జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత లభిస్తుంది. పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులు జోసా కౌన్సిలింగ్ ద్వారా ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సీట్ సాధిస్తారు.

# బర్డ్‌ఫ్లూ కలకలం



**ఏపీలోని పలు జిల్లాల్లో ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా వైరస్ వ్యాప్తి**

**అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం.. సరిహద్దుల్లో 24 చెక్‌పోస్టులు**

**పౌల్ట్రీ రైతులు, వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశం**

**హైదరాబాద్/నల్లగొండ, ఫిబ్రవరి 11:** ఏపీ సహ పలు రాష్ట్రా ల్లో బర్డ్‌ఫ్లూ సోకి కోళ్లు మృత్యువాత పడుతుండగా తెలంగాణ ప్రభుత్వం మంగళ వారం అప్రమత్తమైంది. ఈక్రమంలో పొరుగు రాష్ట్రం ఏపీ నుంచి కోళ్ల దిగుమతిని నిలిపివేసింది. ఈ మేరకు కోళ్లు చనిపోవడానికి కారణమవుతున్న హైలీ పాథోజెనిక్ ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా (హెచ్‌పీఏఐ) వ్యాప్తి చెందకుండా నివార ణ చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌ఫ్లూయెంజాపై పౌల్ట్రీ రైతులు, వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభు త్వం సూచించింది. వ్యాధి సోకిన కోళ్లను సకాలంలో గుర్తించాలని, అది ఇతర కోళ్ల కు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. అలాగే చనిపోయిన వాటిని నిర్లక్ష్యంగా పడేయకుండా వాటిని ఎలా పూడ్చా లో అవగాహన కల్పించాలని వివరించింది. కోళ్ల మరణాలకు సంబంధించి పశువైద్య, పశుసంవర్ధక శాఖ సిబ్బందికి ఎప్పటికప్పు డు సమాచారం అందేలా చూడాలని ప్రభు త్వం అదేశించింది. ఇతర రాష్ట్రాల తెలంగాణలో ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా నిరో ధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అటవీ, పోలీసు, ఆరోగ్య, పశువైద్య, పశుసంవర్ధక శాఖలతో జిల్లాస్థాయి సమావేశాలను ఏర్పా టు చేసుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేసింది.

# కుంభమేళాకు వెళ్లి వస్తున్న మినీ బస్సును ఢీ కొట్టిన లారీ..



**ప్రమాదంలో హైదరాబాద్ నాచారం చెందిన ఏడుగురు మృతి**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే**

**మృతదేహాలను మధ్యప్రదేశ్ నుండి త్వరగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలి.. ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మహాకుంభమేళా నుంచి తిరిగొస్తుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నాచారం కు చెందిన ఏడుగురు మృతి చెందిన సంఘటన విధితమే. ఈ ప్రమాదం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. ఎన్ హెచ్-30పై మధ్యప్రదేశ్లోని జబల్‌పూర్ జిల్లా సిహోరా వద్ద వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోందని ఆయన అన్నారు. వీరి మృతి పట్ల ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పోస్టుమార్టం త్వరగా పూర్తి చేయాలని కోరారు. గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ని కోరారు.

**కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తున్న ప్రయాణంలో హైదరాబాద్ నాచారం వాసులు ఏడుగురు మృతి**

నాచారంలో విషాదఛాయలు మహాకుంభ మేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ వెళ్లి వస్తుండగా తిరుగు ప్రయాణంలో మధ్య ప్రదేశ్ జబల్పూర్లో జరిగిన యాక్సిడెంట్లో హైదరాబాద్ కు చెందిన ఏడుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. వారంతా ఉప్పల్ పరిధి నాచారంలోని కార్తికేయ నగర్,ఎర్రకుంటకు చెందిన శశి, ఆనంద్, రవి,ప్రసాద్, మల్లారెడ్డి,శ్రీరామ్,రాజుగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం నాచారంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకుల రోదనల మిన్నంటాయి.



**కుంభమేళా నుండి తిరిగి వస్తు ప్రమాదంలో మృతి చెందిన నాచారం చెందినవాసులను వెంటనే పోస్టుమార్టం నిర్వహించి, హైదరాబాద్ తీసుకొచ్చి వచ్చేందుకు ప్రయత్నించాలని ఉప్పల్ ఎమ్మెల్యే మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో ఫోన్లో మాట్లాడుతున్న దృశ్యం.**



## ప్రతి ఒక్కరు మీ సేవ వెళ్లి కొత్త రేషన్ కార్డ్ అప్లై చేసుకోండి: హాబీభ సుల్తానా

జూబ్లీహిల్స్ 11 ఫిబ్రవరి (వాయిస్ టుడే ): ప్రజా పాలనలో భాగంగా నిరుపేదలకు మరియు బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చే రేషన్ కార్డు పంపిణీలో భాగంగా రేషన్ కార్డు అప్లికేషన్లను మీసేవ సెంటర్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన సందర్భంగా మంగళవారం రోజున బోరబండ డివిజన్లోని మీసేవ సెంటర్ వద్ద బోరబండ కార్పొరేటర్ & మాజీ డిప్యూటి మేయర్ GHMC మొహమ్మద్ బాబా ఫసియుద్దిన్. సతిమని మహిళా సీనియర్ కాంగ్రెస్ లీడర్ శ హబీబాసుల్తానా మీ సేవ సెంటర్ ని సందర్శించి అప్లికేషన్లను పరిశీలించి కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను కూడా ధన్యవాదాలు తెలిపారు... మీసేవ సెంటర్ వారికి కొన్ని సూచనలు, సలహాలు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కోరారు.

## 13న స్వామి వివేకానంద హైదరాబాద్ పర్యటనకు గుర్తుగా కార్యక్రమం

**మహబూబ్ కళాశాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పిఎల్.శ్రీనివాస్**



హైదారాబాద్:- ఫిబ్రవరి 11 :( వాయిస్ టూ డే) : స్వామి వివేకానంద తొలి హైదరాబాద్ సందర్శనను గుర్తు చేసుకునేందుకు శ్రీ రామకృష్ణ మాథిస్‌తో కలిసి ఈనెల 13న మహబూబ్ కళాశాలని స్వామి వివేకానంద ఆడిటోరియంలో 'యూత్ కన్వెన్షన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మహబూబ్ కళాశాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పిఎల్.శ్రీనివాస్ పేర్కొన్నారు. సమాజానికి, యువతకు ప్రత్యేక సందేశాన్ని అందించడానికి ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. ఈ మేరకు హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్ తో కలసి ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ఫిబ్రవరి 13, 1893న మహబూబ్ కళాశాలలో అడుగుపెట్టి, ఆ అల్లకల్లోల రోజుల్లో హైదరాబాద్ పౌరులతో సంభాషించడానికి, ప్రపంచ మతాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి చికాగోకు బయలుదేరే ముందు, అక్కడ ఆయన హిందుత్వంపై అసాధారణ ప్రసంగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొంటారని తెలిపారు. స్వామి ప్రభోదానందతో పాటు శ్రీ రామకృష్ణ మఠంలోని ఇతర సీనియర్ సన్యాసులు పాల్గొంటారని తెలిపారు.

## ఈనెల 22న రక్త శాస్త్రంలో పురోగతిపై సమావేశం

**యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్ డా.గణేష్ జైశేత్వర్**



హైదారాబాద్ :- ఫిబ్రవరి 11 : ( వాయిస్ టూ డే)బీ రక్త శాస్త్రంలో పురోగతిపై సమావేశం ఈ నెల 22, 23 తేదీల్లో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్, హెమటో-ఆంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ గణేష్ జైశేత్వర్ తెలిపారు. రక్త రుగ్మతలతో పోరాడుతున్న ప్రతి రోగికి ప్రపంచ స్థాయి సంరక్షణను అందిస్తూ ఈ ఆవిష్కరణలలో తాము ముందంజలో ఉన్నామన్నారు. బ్లడ్ డిజార్డర్స్, బ్లడ్ క్యాన్సర్ నివారణకు నూతన ఆవిష్కరణ తీసుకువచ్చేందుకు 'డెక్కన్ హెమటో లింక్ 2.0 - 2025' పేరిట ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ మేరకు హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 200 పైగా జాతీయ, 10 పైగా అంతర్జాతీయ నిపుణులతో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ రక్త్ టికిల్, ఎసెన్షియల్ హెమటాలజీ, అడ్వాన్స్‌డ్ హెమటో-ఆంకాలజీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌పై అత్యాధునిక చర్చలను తీసుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లుకేమియా, లింఫోమా, తలసేమియా, అప్లాస్టిక్ అనీమియా, హిమోఫిలియా వంటి ప్రాణాంతక పరిస్థితులను నయం చేయడంలో కీలకం అన్నారు. శాస్త్రీయ పురోగతితో ఒకప్పుడు నయం చేయలేని వ్యాధులను అత్యంత సునాయాసంగా నయం చేయగలదన్నారు. ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ప్రెసిషన్ మెడిసిన్, అధునాతన స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్‌లతో 2025లో హెమటాలజీ భవిష్యత్తు గతంలో కంటే ప్రకాశవంతంగా కనిపిస్తోందన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్ ఇప్పుడు డయాగ్నస్టిక్స్‌లో విప్లవాత్మక మార్పులు చేస్తున్నాయన్నారు.



## మాదిగ అమరుల కుటుంబాలను, ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలి: డాక్టర్ పిడమర్తి రవి

**9%రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నాం.**

**భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు**

**జిల్లా నాయకులు గుంట్టి ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో పత్రిక సమావేశం**

జిల్లా నాయకులతో కలిసి సంబురాలు నిర్వహించిన మాజీ కార్పొరేషన్ చైర్మెన్ పిడమర్తి రవి

రాజేంద్ర నగర్ 11 ఫిబ్రవరి (వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘంగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను మరియు మాదిగ ఉద్యమకారులను ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదిగ నాయకులు గుంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మాదిగ అమరవీరుల కుటుంబాలకు భారీగా ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇద్దరమ్మాయిలు 250 గజాల ఇంటి స్థలం ఇతర సంక్షేమ పథకాలు అందించాలని నీ విజ్ఞప్తి చేశారు. మాదిగ అమరవీరుల గురించి ఉద్యమకారుల గురించి వారి సంక్షేమం గురించి కృష్ణ మాదిగ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడిగే దమ్ము లేదని అన్నారు. మూడు దశాబ్దాలకు పైన జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు పలికిందని మాదిగలు అంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ వారి వెంట ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చరిత్ర ఆత్మకమైన ఎస్సీ వర్గీకరణ అమలు రాష్ట్రంలో మాదిగలకు వారి వాటా దక్కే విధంగా ఉన్నదని అన్నారు... 9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నామని భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద గండు శ్రీధర్ జన్మదిన వేడుకలు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రవి గుంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మహమ్మద్ నజీరుద్దీన్, శ్రీనివాస్ యాదవ్, పెద్ద గండు శ్రీధర్, భాస్కర్, రమేష్, సురేష్, భీమ్ రావు యాదవ్, మన్నే మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపాలిటీలోని..జయపురి కాలనీ అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు బాధితుల ఫిర్యాదు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- పోచారం మున్సిపాలిటీలోని ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న జయపురికాలనీ సర్వే నెంబర్ 563, 559 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, రోడ్లు,పార్కు స్థలాల కబ్జాలపై పలువురు కాలనీ ప్లాట్ల యజమానులు సోమవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు,ప్లాట్ల యజమానులైన సీనియర్ పాత్రికేయుడు మామిడి సోమయ్య, అడ్వకేట్ ఏనుగు రామారావు, జగదీష్ కుమార్,లలిత, శ్రీనివాస్ తదితరులు హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 1968లో ఘట్కేసర్ గ్రామ పంచాయతీ అనుమతితో చేసిన 56.35 ఎకరాల జయపురి కాలనీ లే-అవుట్ పై ఇటీవల కన్నేసిన కొందరు భూకబ్జాదారులు, రియల్టర్లు,స్థానిక రాజకీయ నాయకులు కాలనీలోని పబ్లిక్ రోడ్లను, పార్కు స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు. తాము ఆ కాలనీ లే-అవుట్ లో 2004-2005లో ప్లాట్లు కొనుగోలు చేశామని, భూకబ్జాదారులు పబ్లిక్ రోడ్ల ఆక్రమణలతో పాటూ తమ ప్లాట్లను కూడా కబ్జా చేస్తూ కాలనీలోకి తమను రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. స్థానిక రాజకీయ నాయకులు,రియల్టర్లు, బిల్డర్లయిన సింగిరెడ్డి రాంరెడ్డి, కోలా మహేష్, దుర్గారెడ్డి,బాబా,మాధవరెడ్డి,వెంకటేశ్వర రావు తదితరులు జయపురి కాలనీ ప్లాట్లను, రోడ్లు,పార్కులను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. దీనిపై తాము స్థానిక మున్సిపల్ కమీషనర్ కు, పోచారం పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని, దీంతో ఆక్రమణలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రోడ్లు, పార్కులను,పేదల ప్లాట్లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వారు హైడ్రా కమీషనర్ ను కోరారు.




## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న 84వ నుమాయిష్‌లో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

నాంపల్లి : ఫిబ్రవరి 11 ( వాయిస్ టుడే ) : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ది అబ్స్టెట్రిక్స్ & గైనకాలజీ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ (OGSH), ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ & గైనకాలజీ (ఫిగో) మరియు ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ & గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా (FOGSI) ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న 84వ నుమాయిష్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల్లో వ్యాప్తి చెందుతున్న క్యాన్సర్ నివారణ , టీనేజ్ గర్భాలను తగ్గించి, ప్రసూతి మరణాల రేటును తగ్గించడం మరియు మహిళపై జరుగుతున్న వైలెన్స్ లపై పలువురు వైద్యులు నుమాయిష్ కు వచ్చే సందర్శకులకు , విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం వల్ల , వారిని జాగృతం చేసేందుకు దోహదపడుతాయని ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ %ఁ% గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ శాంతకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వైద్యులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## విశ్వ బ్రాహ్మణు ల ఇలవెల్పు అమ్మవారిని అందరూ భక్తిశ్రద్ధలతో కొలుచుకోవాలి

**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి**

**ఘనంగా మైమాయమ్మ కళ్యాణ మహోత్సవం**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): విశ్వ బ్రాహ్మణు ల ఇలవెల్పు అమ్మవారిని అందరూ భక్తిశ్రద్ధలతో కొలుచు కోవాలని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవం మై మాయమ్మ కళ్యాణ మహోత్సవం ఇబ్రహీంపట్నం లోని మంగళపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం జరిగిన కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవం మై మాయమ్మను కొలవడం తరతరాలుగా వస్తుందని తెలిపారు. మంగళపల్లి గ్రామ విశ్వబ్రాహ్మణులు ప్రజలు ఘనంగా కళ్యాణ మహోత్సవం జరపడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అన్నదానాన్ని స్వీకరించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మగౌరవ భవన చైర్మన్ ట్రస్ట్ సభ్యులు తాటికొండ శ్రీరాములు, రవీందర్ చారి, ఎర్రోజు వేణుగోపాల్, రామకృష్ణ, సతీష్, రవి, శంకరాచారి, బలవంత చారి, భాస్కర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తైక్వాండో చరిత్రలో గొప్ప ఘనత సాధించిన మాస్టర్ విజయ్ కుమార్ సోమా

సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొదటి ప్రపంచ తైక్వాండో ఇంటర్నేషనల్ రెఫరీ (IR)గా, క్యోరుగి, పూమ్సే విభాగాలలో మాస్టర్ విజయ్ కుమార్ సోమా అర్హత సాధించి ఒక గొప్ప ఘనతను సాధించారు. ఇంతవరకు తెలంగాణలో ఎవరూ ఈ ప్రతిష్టాత్మక అర్హతను పొందలేదు. ఈ అసాధారణమైన విజయాన్ని గుర్తించి తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ కోశాధికారి మహేశ్వర్, మాస్టర్ విజయ్ సోమా ను అభినందించారు. ఈ ఘనత తెలంగాణకు గర్వకారణమే గాక, రాష్ట్ర తైక్వాండో అభివృద్ధిలో ఓ ముఖ్యమైన ముందడు గుగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో తైక్వాండోలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆకాంక్షించారు. తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ తరఫున, జనరల్ సెక్రటరీ మీర్ వహాజ్ అలీ ఖాన్ మాస్టర్ విజయ్ సోమాను సన్మానించి, తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, కోశాధికారి మారుతి వర ప్రసాద్, టెక్నికల్ కమిటీ చైర్మన్ నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దారెల్లి సురేష్ సహా ఇతర సభ్యులు మాస్టర్ విజయ్ సోమాకు అభినందనలు తెలిపారు.



## బీఆర్ఎస్ షెడ్యూల్ కులాల వద్ద స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి ఇవ్వాలి: బంధు సొసైటీ

### ఎస్సీ వర్గీకరణలో సల్ప తేడాలను సవరించాలి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే ప్రతినిది): బిఆర్ఎస్ ప్రభుత్వం షెడ్యూల్ కులాల దగ్గర అభివృద్ధి పేరిట స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి ఇవ్వాలని బంధు సొసైటీ డిమాండ్ చేసింది. 30సంవత్సరాల విభేదాలకు ముగిసిన అన్నదమ్ముల పంచాయతీ అనే అంశంపై బంధు సొసైటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి సబ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో బందు సొసైటీ గౌరవ అధ్యక్షులు అప్పికట్ల భరత్ భూషణ్, అధ్యక్షులు పల్లెల వీరస్వామి హాజరై మాట్లాడుతూ ఎంతో ధైర్య సాహసాలతో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని రాజకీయ నిర్ణయంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని కొనియాడారు. 30 సంవత్సరాల మధ్య వర్గీకరణ సమస్యను రేవంత్ రెడ్డి పరిష్కరించి చారిత్రక మైన వివాదాలకు తెర దించారని పేర్కొన్నారు. అదేవిధంగా వర్గీకరణ గ్రూపులలో జరిగిన స్వల్ప తేడాలను జనాభా దామాషా ప్రకారం సరి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 4 ఉద్యోగాల్లో వర్గీకరణ పద్ధతిలో ఖాళీలను భర్తీ చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్య వైద్య రంగంపై కనీసం 20 శాతం నిధులు తగ్గకుండా కేటాయించాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ కులాలు తమ హక్కుల సాధనకై కలిసికట్టుగా పోరాటం చేయాలని, చిన్న చిన్న విషయాలను కలిసికట్టుగా పరిష్కరించు కుందామని కోరారు. ఈ సభలో తెలంగాణ జేఏసీ చైర్మన్ కోలా జనార్ధన్ గౌడ్, వశపాక నరసింహ, ఆంజనేయులు, రాజగోపాల్, లావణ్య, గండి కృష్ణ, అశోక్ కుమార్, నతాన్యల్, గద్ద యాదయ్య, నర్సింగ్ రావు, రాంబాబు, శ్రీరాములు, దయానంద రావు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలి... ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

### బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి గ్రామాల్లో ఎలాంటి మార్పు జరిగిందో నేరుగా గ్రామంలో కార్యకర్తలు నాయకులను అడిగి తేలుసుకున్నారు. గ్రామాల్లో నాయకులు,కార్యకర్తలు అందరూ కలసికట్టుగా ఉండాలని సమన్వయ లోపం లేకుండా ఉండాలని వారికి సందేశమిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామాల్లో ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి బొమ్మలరామారం మండలంలో ఎక్కువ నిధులు కేటాయిచడం జరిగిందన్నారు. బొమ్మలరామారం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. మరికొద్దిరోజులల్లో బొమ్మలరామారం మండలానికి గోదావరి జలాలను అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతాల వారిగా లబ్ధిదారులకు అందజేస్తోందని,రైతు భరోసా,రైతు భీమా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి,రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్,500కె గ్యాస్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,తో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థుల ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాళ్ళన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండాలన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో కదిలిన అధికారులు

### సానిటేషన్ మరియు హెల్త్ క్యాంపు నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేసిన విద్యార్థినీలు

### కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థినీలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రామన్నపేట మండలం జనంపల్లి గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆదేశాలతో సానిటేషన్ డ్రైవ్ ను మంగళవారం రోజు నిర్వహించారు. అనంతరం విద్యార్థినిలకు మెడికల్ క్యాంపు నిర్వహించి అవసరం అయిన మందులను ఇవ్వటం జరిగింది. తనికీ రోజున ఆదేశించిన పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.



# మాజీ మంత్రిపై చర్యలు తీసుకోవాలి

**మల్లారెడ్డి ప్రజా ప్రతినిధి కాదు ప్రభుత్వ భూముల కబ్జాకోర్**

**ప్రభుత్వ భూమిలో నిర్మించిన భవనాన్ని ప్రభుత్వ ఆసుపత్రి కోసం కేటాయించాలి**

**ప్రభుత్వ భూమి ఎలా రిజిస్ట్రేషన్ చేయబడింది**

**మల్లారెడ్డికి తొత్తులుగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

### చట్టం ప్రజా ప్రతినిధులకు చుట్టమా అని స్థానికులు ఆగ్రహం

### ఎం, ఎల్,, ఏ, మల్లారెడ్డి కబ్జా వ్యవహారం నెగ్గు తెల్చాలని డిమాండ్

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి



మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 11 ః మంత్రి హొదాను అడ్డుపెట్టుకొని కోట్ల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన మల్లారెడ్డి ఆసుపత్రి భవనాన్ని ప్రభుత్వ ఆసుపత్రి కోసం కేటాయించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు, గతంలో కాప్రా మండల తహసిల్దార్ గా విధులు నిర్వహించిన గౌతమ్ కుమార్, 488 సర్వేనెంబర్ కు చెందిన స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా గుర్తించి, ఈ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే వారు ఎవరైనా ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ సూచిక బోర్డును ఏర్పాటు చేయడం, జరిగింది తదనంతరం ఒక సామాన్యుడు ఈ స్థలం నాది ఈ స్థలాన్ని నేను కొనుగోలు చేశాను అని భవన నిర్మాణం పనులు చేపడితే, నాడు ఆర్డీవో గా విధి నిర్వహణలో ఉన్న లచ్చిరెడ్డి రంగ ప్రవేశం చేసి, సామాన్యుడు నిర్మించిన భవన నిర్మాణాన్ని జెసిబి ల సహాయంతో కాలాలతో సహా కూల్చి వేయడం జరిగింది, అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా పదవి బాధ్యులుగా ఉన్న మల్లారెడ్డి, జవహర్ నగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న కోట్ల విలువ చేసే ఈ మేలిమి స్థలంపై కన్ను వేసి, నేనొక ప్రజా ప్రతినిధిని మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యుడిని తెలంగాణ రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిని అనే విషయాన్ని మరిచి, అధికారుల ఆంక్షలను బేఖాతరు చేసి భూ బకాసురుని అవతారమెత్తి విలువైన ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించి, నేనే రాజు నేనే మంత్రి నాకు ఎదురెంటి అనే అహంకార పూరితమైన భావజాలాన్ని ప్రదర్శించి, ఈ ప్రభుత్వ భూమిని అక్రమ మార్గంలో మల్లారెడ్డి పెద్ద కుమారుడు మేడ్చల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి సతీమణి పేరిట రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవడం జరిగిందని వినికిడి వినిపిస్తోంది.

### అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

488 సర్వేనెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ మార్గంలో బహులాంతస్తుల భవనాన్ని నిర్మించి దొడ్డి దారిన రిజిస్ట్రేషన్ చేయించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి భవన నిర్మాణం వ్యవహారంపై కమిషనర్ రంగనాథ్ ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రభుత్వ స్థలం కబ్జా వ్యవహారంలో విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై మంత్రి పదవిని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాన్ని చేపట్టి అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన మాజీ మంత్రి నేటి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఈ భవన నిర్మాణాన్ని జవహర్ నగర్ లో నివాసితులై ఉన్న మూడు లక్షల మంది ఆరోగ్య సౌలభ్య వసతి రిత్యా వంద పడకల ఆసుపత్రి కోసం ఈ భవన నిర్మాణాన్ని కేటాయించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో గల స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు



## రాష్ట్రంలో క్రీడారంగం కుదేలవుతుంది

### కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం క్రీడలలో జాతీయ స్థాయిగా రాణించింది

### బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం క్రీడారంగం కుదేలవుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి నరేష్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు సభ అధ్యక్షతన ఓయూలో నిర్వహించనున్న కేసీఆర్ కప్ 2025 ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో తెలంగాణ రాష్ట్రంలో వందల క్రీడా అకాడమీలు నెలకొల్పడం జరిగిందన్నారు. వేల మంది క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం జాతీయస్థాయిలో రకరకాల క్రీడలలో గొప్పగా రాణించిందని గుర్తు చెసారు. కేసీఆర్ నాయకత్వంలో కాళ్లకు చెప్పులేసుకోలేని కూలీ కుటుంబాల్లో పుట్టిన బిడ్డలు అత్యంత ప్రతిభా పాటవాలు కనబరిచారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ దుష్ట పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అనాధగా మిగిలి పోయిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందని పాఠశాలల్లో క్రీడా మైదానాలు కూడా సరిగా లేవని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందించడం లేదని ఆరోపించారు. ఒకరిద్దరికి డిఎస్పీ ఉద్యోగాలు, లక్ష రూపాయల నగదు ఇచ్చి చేతులు దులుపుకుంటుందన్నారు. తెలంగాణలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యతను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మర్చిపోయిందని అన్నారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించిన బీఆర్ఎస్వీ నాయకులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు ఎర్రోళ్ల శ్రీనివాస్, చిలుమల రాకేష్, వాసుదేవ రెడ్డి, గజ్జెల నగేష్, ఆంజనేయ గౌడ్, బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బండారి వీర బాబు, కోతి విజయ్, జంగయ్య, కాటం శివ, బొల్లు నగరాజ్, పెద్దమ్మ రమేష్, శిశిపాల్, బోరుగు నవీన్, మంతెన మధు, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీరుపై మాల యూత్ ఫెడరేషన్ అసంతృప్తి వ్యక్తం

### షమీమ్ అక్తర్ నివేదిక ఓ తప్పుల తడక

### మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్



సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ వర్గీకరణ విషయంలో షమీమ్ అక్తర్ రిపోర్టుని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టి వర్గీకరణ చేస్తున్నామని చెప్పినటువంటి తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తెలంగాణ మాల స్టూడెంట్ జేఏసీ, మాల ఫెడరేషన్ నాయకులు ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మందాల భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2011 లెక్కల ప్రకారం చేసిన ఈ వర్గీకరణ సరిగా లేదని మండిపడ్డారు. 2014 లో దళితుల జనాభా 63 లక్షలు ఉంటే షమీమ్ అక్తర్ లెక్కల ప్రకారం నేడు 52లక్షలు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వర్గీకరణ విషయంలో షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ నివేదిక తప్పుల తడకలా, ఏకపక్షంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు అవుతున్నా ఇంకా ఉమ్మడి ఏపీ లెక్కలు చూపించడం తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించడమే అవుతుందన్నారు. 2011 జనాభా లెక్కలు తీసుకోవాలని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ లో చెప్పలేదన్నారు. అలాంటపుడు 2011 జనాభా లెక్కలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాల సామాజిక వర్గం క్రియాశీలకమైన పాత్ర పోషించిందని అన్నారు. కానీ నేడు వర్గీకరణ విషయంలో మాల సామాజిక వర్గంతో ఎలాంటి చర్చలు జరపకుండా సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ చేసిన తీరు అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన జరిగిన తర్వాతనే వర్గీకరణను చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సౌద సవీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, ఉదయ్, నామ సైదులు, మాదాసి రాహుల్, అరుణ్ కుమార్, కిషోర్, భాను తదితరులు పాల్గొన్నారు.

# పేరుకు పోతున్న చెత్త కుప్పలు

### శాశ్వత పరిష్కారం చూపని మున్సిపల్ అధికారులు

### పట్టించుకోని విద్యుత్ శాఖ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే ప్రతినిధి): అహర్నిశలు పారిశుద్ధ సిబ్బంది శ్రమించి పనిచేసినా... అధికారుల దృష్టి, దూర దృష్టి లేక ఫలితం శూన్యం గా మారుతుంది. బస్తీల్లో కాలనీలో ఇల్ల నుండి చెత్తను సేకరించడానికి పారిశుద్ధ వాహనాలు ఉపయోగిస్తున్నా, ఇంకా పూర్తి అవగాహన లేని (కొంతమంది) చదువుకున్న, చదువుకో లేని వారు చెత్తను రోడ్ల పైన వేస్తూనే ఉన్నారు, అలా వేస్తూ బస్తీలు, కాలనీలను మురికి కూపం లా తయారు చేస్తున్నారు. దగ్గరుండి అధికారులతో పనులు చేయించు కోవలసిన నాయకులు పట్టించుకోక, పై స్థాయి ఉన్నతాధికారులు పట్టించుకోక..మురికి కూపం లా తయారు అవడానికి కారకులవుతున్నారు.

ముఖ్యంగా ముషీరాబాద్ నియోజకవర్గం లోని రాంనగర్ గుండు నుండి లలిత నగర్ వెళ్లే రహదారి ని పరిశీలించినట్లయితే రోడ్డు ఆనుకొని ఉన్న మూల మలుపు ప్రాంతంలో జనావాసాల మధ్యలో రోడ్డుపైనే దర్శనమిస్తుంది పేరుకుపోయిన, దుర్గంధం వెదజల్లే చెత్తకుప్పే. ట్రాన్స్ఫారం ఉన్న చోటే ప్రతిరోజు చెత్త కుప్ప పోగొవడం విద్యుత్ శాఖ అధికారులు గానీ జిహెచ్ఎంసి అధికారులు గాని పట్టించుకోకపోవడం గమనార్హం. జనాలు అవగాహన రాహిత్యంతో చెత్త వేసి, వేసి పెద్ద కుప్పలా తయారవుతుంది, ట్రాన్స్ఫారం ఉన్నచోటే చెత్త వేయడం వల్ల చెత్తను తొలగించే పారిశుద్ధ సిబ్బందికి, చేత్త వేసే జనాలకి అపాయం జరిగే అవకాశం ఉంది. విద్యుత్ శాఖ అధికారులు ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవు ట్రాన్స్ఫారం నుండి బయటకి విద్యుత్ వాహక తీగలు (వైర్లు) ఉన్నచోటే చెత్త వేయడం వల్ల ప్రమాదాలు సంభవించే ఆస్కారాలు ఎక్కువగా ఉన్నాయి, పారిశుద్ధ సిబ్బంది పనిచేసినా అధికారుల దురదృష్ట లేకపోవడం వల్ల ఇక్కడ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఇలాంటి సంఘటన బట్టి చూస్తే వ్యవస్థలోని అధికారులు, అధికారుల దూర దృష్టి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చెత్తాచెదారం వల్ల దోమలు, ఈగలు పెరిగి వీటి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురికావడానికి కారణం అవుతుంది. అధికారులు మాత్రం శాశ్వత పరిష్కార మార్గం చూడటం లేదు.

కనీసం చెత్త ఎక్కడ ఎక్కువగా పేరు పోతుందో అటువంటి స్థలాలను అధికారులు గుర్తించి ఆయా ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు స్పీకర్ మైకులు పెట్టి గాని, సిబ్బందిని గాని వుంచి రోడ్లపై చెత్త వేసిన వారికి జరిమానాలు విధించ వచ్చు ఈ మధ్యకాలంలో కొన్ని కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీల పర్యవేక్షణ ద్వారా, మైకులు ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయడం చేస్తున్నారు ఇలాంటి కార్యక్రమాలే మిగతా చోట్ల ఎక్కువగా చెత్తా పోగయే స్థలంలో



పెడితే బాగుంటుంది అని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు దృష్టి సారించి శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలని, మహానగర వీధుల్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# 286 వ శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్, జనవరి 11 (వాయిస్ టుడే): తెలంగాణ లంబాడీల ఐక్య వేదిక (లైవ్) ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ లక్ పతి నాయక్ అధ్యక్షతన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ను గిరిజన నేత. కొత్తపల్లి వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర నాయకులు ధరావత్ తిరుపతి నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంత్ శ్రీ సేవా లాల్ జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 15 వ తేదీన జరుపుకునే శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలి అని అన్ని బంజారా కుల సంఘాలకు, గిరిజన నాయకులకు, తెలంగాణ బంజారా బిడ్డలకు, రాష్ట్రస్థాయి నుండి తండ వారికి ప్రతి గ్రామంలో,ప్రతి మండలంలో, ప్రతి జిల్లా కేంద్రంలో సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది.

ఏ విధంగా కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15 తేదీని ఆప్షనల్ హాలిడే కాకుండా సంపూర్ణ హాలిడేగా ప్రకటించాలి డిమాండ్ చేశారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల స్థితిగతులు చూసి బంజారా బిడ్డలు ఏక తాటి పైకి వచ్చి రాజ్యాన్ని స్థాపించే విధంగా ఉత్తేజవంతులు కావాలని., ఒకరి కింద బానిసత్వంగా ఉండకుండా గౌరవంగా జీవించాలి అని బంజారా బిడ్డల బ్రతుకులను మార్చి, దిక్సూచి కల్పించి చెడు మార్గంలో పోకుండా మంచి మార్గంలో వారు జీవించే విధంగా ఉండాలి అని కితాబ్ ఇచ్చి బంజారా బిడ్డలను హింసల నుండి కాపాడి వీర సైనికుడిలా ఉండే విధంగా తీర్చిదిద్దిన మన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఏళ్ల నుండి పోరాడుతున్న మా యొక్క డిమాండ్ ఫిబ్రవరి 15 తేదిన సంపూర్ణ సెలవు దినంగా ప్రకటించాలని కోరగా ఆప్షనల్ సెలవు దినంగా ప్రకటించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఫిబ్రవరి మాసంలో జరిగే జయంతి ఉత్సవాలను తెలంగాణలోని ప్రతి తండాలో తండా యొక్క పెద్దమనిషి ఆధ్వర్యంలో నిర్వహించుకోవాలి. అందులో తండాల్లో నివసించే ప్రతి ఒక్కరు పాల్గొనే విధంగా చూసుకోవాలి.నియోజకవర్గస్థాయి నాయకులు బంజారా భవన్లో జయంతి ఉత్సవాలు నిర్వహించి నియోజక వర్గస్థాయి నాయకులకు,విద్యావేత్తలకు, ఉద్యోగులకు మరియు ఇతర రంగాల్లో ఉన్న వారిని అందులో భాగస్వామ్యాలు అయ్యే విధంగా ఈ యొక్క కార్యక్రమాలు నిర్వహించుకోవాలి. అదేవిధంగా ప్రతి ఒక్క జిల్లాలో ప్రభుత్వం తరపు నిర్వహించబోయే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో జరుపుకొని బంజారా చరిత్రను చాటి చెప్పే విధంగా ప్రతి ఒక్కరు కంకణ బాధ్యులు కావాలి అని కోరారు. ఏక్ జాత్ ఏక్ వాత్ ఏక్ సాథ్ అందరూ ఏకతాటి పైకి వచ్చి బంజారా ఐక్యతను చాటి చెప్పుకునే విధంగా ముందడుగు వేయాలని లైవ్ ఐక్యవేదిక జోనల్ ఇంచార్జ్ గుగులోత్ లక్ పతి నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ రాథోడ్, కరీంనగర్ మరియు సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కో ఆర్డినేటర్ ముడావత్ సంతోష చౌహాన్, ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు ముడావత్ వినోద్ చౌహాన్, లంబాడీల కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్, జనరల్ సెక్రెటరీ బాదావత్ తిరుపతి నాయక్ సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు నాగరాజు నాయక్, కొత్తపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్ గారు లంబాడీల ఐక్యవేదిక యూత్ కోఆర్డినేటర్ గంగాధర్ నాయక్ గండిపల్లి సేవలాల్ మహారాజ్ కమిటీ అధ్యక్షులు కిషన్ నాయక్, లంబాడీల ఐక్య వేదిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## స్వదేశీ మేళాలో ప్రారంభమైన ఉద్యోగ మహోత్సవ్

**ఉద్యోగ స్టాల్స్ ను ప్రారంభించిన**
**స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు.**

**జాబ్ మేళాకు భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ, యువకులు**

కరీంనగర్, జనవరి 11 (వాయిస్ టుడే): స్వదేశీ మేళాలో భాగంగా ఏర్పాటుచేసిన ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమైంది. ఈ ఉద్యోగ మహోత్సవ్ ప్రోగ్రామ్స్ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు ప్రారంభించారు. 110 కంపెనీలు, వివిధ సంస్థలు ఇక్కడ ఉద్యోగ స్టాల్స్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో దాదాపు 6000 నిరుద్యోగ యువతీ యువకులు జాబ్స్ కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్వదేశీ మేళ బాధ్యులు ముక్క హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన స్వదేశీ మేళాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను సంబంధించి ఇక్కడి స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారని, 210కి పైగా స్టాల్స్ ఈ రోజు నుండి పూర్తిస్థాయిలో ప్రారంభమవుతయన్నారు. ఉద్యోగాల కల్పన కోసం 110 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేశారని, దాదాపు 1000 మందికి ఉద్యోగ కల్పన లక్ష్యంగా ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం ఇక్కడజరుగుతుందన్నారు. స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా ఈ రోజు పది గంటల నుండి ఒంటిగంట వరకు పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిటిసి సూపరిండెంట్ శ్రీనివాస సుంకర, మాజీ డిఆర్డిఓ డైరెక్టర్ డాక్టర్ సతీష్ రెడ్డి, విజయానంద్ , ఇంద్రసేనారెడ్డి లాంటి ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సాయంత్రం వేళ ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలు 6 నుండి 9.30 వరకు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు,గంప వెంకట్, ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి , రఘురామ కృష్ణంరాజు, పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకలు కాదు.. పరిష్కరించే నాయకులు కావాలి

**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి**

**ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



కరీంనగర్, జనవరి 11 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్,నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా తాను ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటించడం జరిగిందని చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని తన పర్యటనలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. పట్టభద్రులకు ప్రశ్నించే గొంతుకలు అవసరం లేదని సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను యువతఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

**విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం**

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



తిమ్మాపూర్, జనవరి 11 (వాయిస్ టుడే): త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పాటుపడతానని, సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం,ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



## సింగాపురంలో.. ఘనంగా రెండో రోజు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**గోవింద నామస్మరణతో పులకించిన ఆలయం**

**పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

హుజురాబాద్ ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే): హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మా గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం వివిధ కార్యక్రమాలు జరిగాయి. మొదట నవ కలశ పూజ నిర్వహించారు. 9 కలశాలకు పూజ నిర్వహించి, పవిత్ర జలంతో.. స్వామివారికి అభిషేకం నిర్వహించారు. స్వామి వారి పంచామృత అభిషేకం చూసిన భక్తులు పరవశించిపోయారు. ప్రముఖ వేద పండితులు పణతుల మేఘరాజ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మంత్ర పట్టణం చేస్తుండగా.. శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హెూమాది కార్యక్రమాలు నిర్వహించారు. హెూమ కార్యక్రమంలో.. ఆలయ చైర్మన్, మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, కిషన్ రావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి రథయాత్ర నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణ మధ్య.. రథయాత్ర జరిగింది. అనంతరం.. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం హెూమం తో పాటు పల్లకి సేవ నిర్వహించారు. రెండో రోజు బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వామి వారి అమ్మవారి విగ్రహాలను అలాగే ఉత్సవ విగ్రహాలను పూలమాలలతో సుందరంగా అలంకరించారు. వేద పండితులు పణతుల మేఘరాజ్ శర్మతో పాటు, కషోజ్జల రాజేశ్వర శర్మ, కశ్యప్ శర్మ, కిరణ్ శర్మ, ఆలయ అర్చకులు రఘునాథ ఆచార్యులు, భరత్ చార్యులు వేద పఠనంతో పాటు స్వామివారికి కైంకర్యాలు నిర్వహించారు.



## అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన కావ్యకు ఘన సన్మానం

**- అంతర్జాతీయ క్రీడాకారులు ప్రభు**

జమ్మికుంట ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే): ఆదివారం హైదరాబాద్ ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సుమారు మూడు వేల మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా జన్ను కావ్య 15 -17 విభాగంలో అత్యధిక ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలలో కటాస్ లో బంగారు పతకం సాధించి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకొచ్చారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కు చెందిన జన్ను రమేష్ కుమార్తె జన్ను కావ్య జమ్మికుంట లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతూ హుజురాబాద్ కు చెందిన గ్లోబల్ శోటాకాన్ కరాటే దూ ఇండియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేక శిక్షణ పొంది ప్రతి పోటీలలో అత్యంత ప్రతిభను కనబరుస్తూ పతకాలు సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు) జమ్మికుంటలోని తన ప్రభు ఆర్ట్స్ గ్యాలరీలో కావ్య ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందిస్తూ అంతర్జాతీయ కరాటే పోటీలలో బంగారు పతకమే సాధించడమే కాకుండా ఒలంపిక్స్ లో పథకాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా ఆడపిల్ల అయినా తన కూతురు కావ్యను చదువుతో పాటు క్రీడల్లో , కరాటే రంగాలను ప్రోత్సహించిన తన తండ్రి రమేష్ ను, ప్రత్యేక కరాటే శిక్షణను ఇచ్చిన ఎస్కే జలీల్ ను అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి ఎంఎల్ఏ పరామర్శ



మనకొండూరు,జనవరి 11 (వాయిస్ టుడే): ఇటీవల అనారోగ్యంతో మరణించిన మానకొండూర్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన నల్లగొండ అఖిల కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. అఖిల మరణానికి దారితీసిన పరిస్థితుల గురించి కుటుంబ సభ్యలను అడిగి తెలుసుకన్నారు. చిన్న వయసులోనే ఆమె పరమపదించడంపై ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు కె.శ్రీనివాస్,పార్టీ నాయకులు బుర్ర శ్రీధర్, కెక్కెర్ల శ్రీనివాస్, హరీష్, రాజు,సతీష్,కూకట్ల బక్కయ్య,అచ్యుత్ పాల్గొన్నారు.

## బీఎస్పీలో చేరిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



కరీంనగర్, జనవరి 11 (వాయిస్ టుడే): ఉమ్మడి కరీం నగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ బీఎస్పీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇండిపెం డెంట్‌గా నామినేషన్ వేసిన ప్రసన్న హరికృష్ణ చివరి నిమిషంలో బీఎస్పీ పార్టీలో చేరి బీఎస్పీ పార్టీ బి ఫాం పైన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ చూపించారు.

# జిల్లా పోలీస్ బాస్ పర్యటనతో వణికిపోతున్న ఇసుకాసురులు

## సంబరపడుతున్న జిల్లా ప్రజలు



మహబూబాబాద్, (11 ఫిబ్రవరి 2025 వాయిస్ టుడే న్యూస్ మహబూబాబాద్) జిల్లాలోని నెల్లికుదురు, నర్సింహులపేట మరియు చిన్న గూడూరు మండలాల్లోని పలు ఇసుక ర్యాంపులను జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు అనుమతిలేకుండా పిడికెడు ఇసుక కూడా బయటకు పోవొద్దని అలసత్వం వహిస్తే అధికారులను కూడా వదిలేది లేదని అధికారులను, సిబ్బందిని హెచ్చరించారు. తానే స్వయంగా ఇసుక ర్యాంపుల వద్దకు వెళ్ళి అక్రమరవాణా మార్గాలను, అక్కడి పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇసుకమాఫీయా సూత్రదారులు, పాత్రధారులు పైరవీకారులు ఎవరున్నా వదిలేది లేదని వారు ఏ..రంగంలో ఉన్నా.., ఏ.. వృత్తిలో ఉన్నా సరే జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది అధికారులు ఇసుక మాఫియాకి సహకరిస్తూ వారికి పై అధికారుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని తమకు సమాచారం ఉందని ఇలాంటి పద్ధతి ఇప్పటికైనా మార్చుకోవాలని లేదంటే ఆఖరిసారిగా చెపుతున్నాం... మీరు మారండి..., ఇసుక అక్రమరవాణాను మానుకోండి అని అధికారులకు మరియు అక్రమ ఇసుక రవాణా దారులను హెచ్చరించారు. మొండిగా ముందుకు పోతాం అంటే చట్టపరిధిలో మేమే మిమ్మల్ని మారుస్తాం..., కఠినంగా శిక్షిస్తామని వారిపై %ూణఖ్రా% యాక్ట్ మరియు మైనింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడమే కాకుండా వాహనాలను సీజ్ చేస్తామని ఇసుకాసురులకు ఫైనల్ వార్నింగ్ ఇచ్చారు. ఎస్పీ పర్యటనతో ఆయా మండలాల్లోని ఆకేరు వాగు పరివాహక ప్రాంత రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మా మొర ఆలకించి ఆకేరు వాగును ఇసుకాసురుల కబంధహస్తాల నుండి విముక్తి కలిగించినందుకు జిల్లా ఎస్పీకి రైతులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సింహులపేట నెల్లికుదురు చిన్నగూడూరు ఎస్సై లతో పాటు పలువురు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ను అంతమొందించడం ఎవరి తరం కాదు

### జివి రామకృష్ణారావు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు

కరీంనగర్,జనవరి 11 (వాయిస్ టుడే):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టనందుకు బిఆర్ఎస్ ఖతం అయింది అని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణరావు ఖండించారు. 2013లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో పోటీ చేయలేదు కాబట్టి కాంగ్రెస్ ఖతం అయిందా ? గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 జిల్లా పరిషత్ చైర్మన్లను గెలుచుకున్న పార్టీ బిఆర్ఎస్ అని, మరి కాంగ్రెస్ ఖతం అయిందా ? 95 శాతం మున్సిపల్ చైర్మన్ లు కార్పొరేషన్స్ గెలుచుకున్న బిఆర్ఎస్ పార్టీ అని, కాంగ్రెస్ ఖతం అయిందా కరీంనగర్లో 15 జడ్పీటీసీలను గెలుచుకున్న పార్టీ బిఆర్ఎస్ అని,మరి కాంగ్రెస్ అదృశ్యమైందా ? దేశ రాజకీయాల నుండి ఖతం అయేది కాంగ్రెస్ పార్టీ అన్న విషయం టీపీసీసీ అధ్యక్షులు మరిచిపోవద్దు అన్నారు. ఇటీవలి రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో ఢిల్లీ కాంగ్రెస్‌కు సున్నా సీట్లు వచ్చాయి, జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్‌కు 6 సీట్లు వచ్చాయి, హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోయింది అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ చిత్తయింది మరి ఎవ్వరు ఖతం అవుతున్నారు అని గమనించాలి గత 40 సంవత్సరాలుగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు,ఒరిస్సా, ఉత్తరప్రదేశ్,బీహార్ వంటి అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం పొందలేదు అన్నారు.గత 20 సంవత్సరాలుగా 9 రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలవలేదు.రోజు రోజు మునిగి పోయే పార్టీ కాంగ్రెస్,ఆకాశమంత ఎదుగుతున్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ అత్యంత శక్తివంతమైన పార్టీ మరియు కాంగ్రెస్ తన స్థానాన్ని కోల్పోతోంది. కెసిఆర్ మరియు బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా అనవసరంగా గొంతు పెంచవద్దని టీపీసీసీకి సలహా ఇచ్చారు.



## జవహర్ నవోదయ ఏర్పాటుకు అర్హతలు ఉన్నాయి

### గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు విద్యాలయం ఎంతో అవసరం

### నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ తో ఎంపీ డా.కావ్య

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఢిల్లీలో మంగళవారం కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్ మరియు కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. జనగామ జిల్లాలో అత్యధికంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారని, ఈ ప్రాంతం తక్కువ అక్షరాస్యత రేటును కలిగి ఉందని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేస్తే ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాన్ని కేటయించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు జరిగితే విద్యార్థులు ఇక్కడకు చేరుకోవడానికి మెరుగైన రవాణా సౌకర్యం ఉందని, ఇటు నేషనల్ హైవేతో పాటు రైలు మార్గం కూడా అందుబాటులో ఉన్నట్లుగా ఎంపీ తెలియజేసారు. ఎంపీ అభ్యర్థన పట్ల కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్, కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే సానుకూలంగా స్పదించినట్లు ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలియజేశారు.



## గుడుంబా తయారు చేస్తే చర్యలు తప్పవు

వాయిస్ టుడే తొర్రూరు ఫిబ్రవరి 11| గుడుంబా తయారు చేసిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ ఆర్.ప్రవీణ్ అన్నారు.తొర్రూరు ఎక్సైజ్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు పలు ప్రాంతాలలో గత ఐదు రోజులపాటుగా దాడులు నిర్వహించారు.ఈ దాడులలో నాటు సారాయి, నల్ల బెల్లం, పట్టిక విక్రయిస్తున్న 24 వ్యక్తులపై 16 కేసులు నమోదు చేసి 9 ద్విచక్ర వాహనాలు, ఒక కారు 900 కేజీల నల్ల బెల్లం,200 కేజీల పట్టిక,120 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ సారా తయారీకి వినియోగించే బెల్లం ఇతర మూడు పదార్థాల క్రయవిక్రయాలు రవాణా జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, ఎన్. శంకర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అభివృద్ధి పనుల పరిశీలన



వాయిస్ టుడే తొర్రూర్ ఫిబ్రవరి 11 వేసవి ముందస్తు ప్రణాళిక లో భాగంగా తొర్రూరు మండలంలో జరుగుతున్న వివిధ విద్యుత్ అభివృద్ధి పనులను NPDCL చీఫ్ ఇంజనీర్ శ్రీ రాజు చౌహాన్ గారు మంగళవారం నాడు పరిశీలించారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు 95 లక్షల వ్యయంతో 5 విద్యుత్ నియంత్రికల సామర్థ్యం పెంపు మరియు 6 అదనపు విద్యుత్ నియంత్రికల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు తొర్రూరు మండలంలోని ఇతర గ్రామాల్లో సుమారు 15 లక్షల వ్యయంతో అమ్మాపురం గ్రామంలో మూడు, గుర్తూరు గ్రామంలో రెండు, సోమారం గ్రామంలో రెండు అదనపు విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే వ్యవసాయ 11 కే.వి. లైన్లలో లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా మూడు లైన్ కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేశారు. అంతే కాక ఈ వేసవి ముందస్తు ప్రణాళిక అమలు లో భాగంగా తొర్రూరు డివిజన్ పరిధిలో నాలుగు 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ల ఏర్పాటు అలాగే ఏదైనా కారణంతో 33 కేవి లైనులో సమస్య తలెత్తి విద్యుత్ అంతరాయం కలిగి నప్పుడు ఆ సమయాన్ని తగ్గించడానికి వేరొక సబ్ స్టేషన్ కు చెందిన 11 కేవీ లైన్ నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులన్నీ వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం నాయకులు



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 11 : వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ను నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు తోట బాబన్న మంగళవారం నాడు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం సి పి అంబర్ కిషోర్ ఝ 2016-వికలాంగుల చట్టం గూర్చి తెలిపే వాల్ పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జిల్లాలోని వికలాంగుల సమస్యల విషయం పై అయన కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ వినతి పత్రంలో వరంగల్ జిల్లాలో వికలాంగుల పై దాడులు,దౌర్జన్యాలు, భూ అక్రములు, అక్రమ కేసులు వంటివి కొన్నిచోట్ల జరుగుతున్నాయనీ, ఇట్టి విషయంలో 2016-దివ్యాంగుల చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా 2016-దివ్యాంగుల చట్టం గూర్చి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని దానిలో జిల్లా వికలాంగుల కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలని అదేవిధంగా 2016 - దివ్యాంగుల చట్టం గూర్చి తెలిపే వాల్ పోస్టర్ లను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో పెట్టాలని అయన కు మనవి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి దీకొండ సాయిరామ్, సభ్యులు %వీణ% సాదిక్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి, రచయిత బుక్కా సత్యనారాయణకు నంది పురస్కారం



ఖమ్మం ఫిబ్రవరి 11 వాయిస్ టుడే : ప్రముఖ సాహితీవేత్త వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుక్కా సత్యనారాయణకు సాహిత్యంలో నంది పురస్కారం లభించింది. బుక్కా సత్యనారాయణకు ఈనెల 16 న సుందరయ్య కళా నిలయంలో నంది పురస్కారం ప్రధానం చేయనున్నారు. ఈ ప్రకటన వెలువడగానే ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి సాహితీవేత్తలు కవులు కళాకారులు బుక్క సత్యనారాయణ కు, స్థాయికి సేవ చేస్తున్న ఆయన ప్రతిభకు తగిన గౌరవం లభించిందని అభినందనలు తెలియచేస్తూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## ఇంటర్ నెట్ వినియోగంపై పూర్తి అవగాహన కల్గివుండాలి

### జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ




ఖమ్మం, ఫిబ్రవరి -11( వాయిస్ టుడే): ఇంటర్ నెట్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గివుండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ అన్నారు. సోమవారం సురక్షిత ఇంటర్ నెట్ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందికి ఇంటర్ నెట్ వినియోగంపై చేపట్టిన వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పాల్గొన్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ, ఐసియా ప్రాజెక్ట్ ద్వారా, యన్ఐసి, సీడాక్ కేంద్ర సంస్థల సహకారంతో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాల్లో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై వర్క్ షాప్ నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో యన్ఐసి జిల్లా కేంద్రం అద్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి తెలిపారు.

వర్క్ షాప్ లో భాగంగా యన్ఐసి అధికారులు డి.ఐ.ఓ. రాంప్రసాద్, డి.ఐ.ఏ. భిక్షు సురక్షిత ఇంటర్ నెట్ వినియోగం, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు తదితర అంశాలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురక్షిత ఇంటర్ నెట్ వినియోగంపై రూపొందించిన బ్రోచర్ ను జిల్లా రెవెన్యూ అధికారిణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిగొండ, గోకినేపల్లి గ్రామంలో రైతులను కలిసి మాట్లాడిన జిల్లా కలెక్టర్



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి -11( వాయిస్ టుడే): ఉన్న భూమి వనరుల నుంచి రైతులు అధిక ఆదాయం సంపాదించేలా వ్యవసాయ సాగు చేయాలని, అధునాతన పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, ఇతర సమస్యలపై రైతుల వెంబటి పంట పొలాల్లో బురదలో చెప్పులు లేకుండా నడుస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 2 లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న లక్ష 34 వేల మంది రైతుల వరకు ఖమ్మం జిల్లాలో రుణమాఫీ జరిగిందని, ఆధార్ కార్డు వివరాల నమోదు, బ్యాంకు సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ అందలేదని, సంబంధిత రైతుల జాబితా ప్రభుత్వానికి పంపామని అన్నారు. జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి బోనస్ క్రింద దాదాపు 140 కోట్లు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం పెండింగ్ బోనస్ వివరాలను రైతుల వారిగా ట్రాక్ చేయాలని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదిస్తూ త్వరలో రైతులకు పెండింగ్ బోనస్ చెల్లిస్తామని అన్నారు.

సాదా బైనామా దరఖాస్తులు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఇప్పుడు అవకాశం లేదని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అవకాశం వస్తే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకం లో భూమి తక్కువగా నమోదయిందని తెలుపగా, ఎంజాయ్మెంట్ సర్వే చేసి సమస్య పరిష్కారానికి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల బ్యాంకు వివరాలు సరిగ్గా నమోదు కాలేదని పంపినప్పటికి బ్యాంకులలో పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే సంబంధిత రైతుల వివరాలను సవరించి దరఖాస్తులను బ్యాంకు మేనేజర్ లు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేసే రైతు రుణ మాఫీ, సన్న రకం ధాన్యం బోనస్, రైతు సంక్షేమ పథకాల డబ్బులు ఎట్టి పరిస్థితుల్లో ఇతర రుణాల క్రింద జమ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

గ్రామంలో 3 వేల జనాభాకు ఒకే స్మశాన వాటిక ఉందని, మరో స్మశాన వాటిక ఏర్పాటుకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపాలని, తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి పంటలు సాగు చేస్తున్నారు, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారుల తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాల దిగుబడి వచ్చే విధంగా చూడాలని, పాలల్లో కొవ్వు శాతం అధికంగా వచ్చేలా పశువులకు మేత వేయాలని కలెక్టర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే విధంగా రెండు మట్టి రోడ్లను వేస్తామని, తర్వాత డాంబర్ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏ.ఓ., ఏ.ఈ.ఓ. లు, రెవిన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




ఖమ్మం, ఫిబ్రవరి -11 ( వాయిస్ టుడే ): జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను రిటర్నింగ్ అధికారులు నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు -2025 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటర్ల జాబితా ప్రచురణ, నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల నామినేషన్లు నమోదు, నామినేషన్ల స్క్రూటినీ, నామినేషన్ల తిరస్కరణకు గల కారణాలు నమోదు, వ్యాలీడ్ నామినేషన్ అభ్యర్థుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ పరిశీలన, పోటీలో ఉన్న అభ్యర్థులకు సీరియల్ నెంబర్ ప్రకారం సింబల్ కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ వంటి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన సంపూర్ణ బాధ్యత రిటర్నింగ్ అధికారులపై ఉంటుందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని తెలిపారు. మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఫారంను యధావిధిగా ఎటువంటి మార్పులు లేకుండా స్టేజి 1 రిటర్నింగ్ అధికారి జారీ చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ కార్యాలయాలు గుర్తించాలని, అక్కడ చుట్టు పక్కల నిర్దేశించిన పరిధిలో ఎటువంటి రాజకీయ ర్యాలీలు జరగడానికి వీలు లేదని, నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన తూ.చా. తప్పకుండా పాటించాలని అన్నారు. నామినేషన్ గదిలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరు ప్రతిపాదితులను మాత్రమే అనుమతించాలని అన్నారు. ప్రతి రోజు మనకు వచ్చిన నామినేషన్ వివరాల జాబితాను ఎప్పటికప్పుడు పంపాలని అన్నారు. 3 రోజుల పాటు వచ్చిన నామినేషన్ లను 4వ రోజు స్క్రూటినీ చేయాలని, అభ్యర్థి వయస్సు, కులం, నామినేషన్ ఫారం పూర్తిగా నింపారా, సంతకాలు ఉన్నాయా, వివరాలు నింపకుండా ఖాళీగా ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని అన్నారు.

రిజర్వ్ కేటగిరి సీట్లలో కుల ధృవీకరణ పత్రం చాలా కీలకమని అన్నారు. తిరస్కరించిన నామినేషన్ పై అప్పీల్, నామినేషన్ ఉప సంహరణ గడువు ముగిసిన తరువాత పోటీ అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేయాలని, అనంతరం సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని అన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం నేరమని, దీనికి సంబంధించి సెక్షన్ లతో సహా రిటర్నింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్టేజి -2 రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, పి.ఓ, ఓ.పి.ఓ. లను అవసరమైన మేర ఉన్నారో లేదో పరిశీలించాలని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన అనుమతుల జారీ, ప్రచార నిబంధనలు తెలుపడం వంటివి పరిశీలించాలని అన్నారు.

ప్రిసైడింగ్ అధికారులు కూడా తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు, పోలింగ్ నాడు పాటించాల్సిన విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికలు, పోలింగ్ సంబంధించి రిపోర్ట్ లను సకాలంలో పంపేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మనం మొదటిసారి ఎన్నికలు నిర్వహిస్తున్నామనే ఆలోచనతో పని చేయాలని అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడమే మన ప్రథమ కర్తవ్యమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలతో దేశం నిలబడటంలో ఎన్నికలు చాలా కీలకమని, దీనిని సమర్థవంతంగా నిర్వహించడంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సన్నద్ధం చేసుకుని ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయాలని, నోటిఫికేషన్ జారీ చేసిన 3 రోజుల లోపు ప్రతి రోజూ నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ పేపర్లలో ఖాళీగా ఏమీ ఉంచవద్దని, సంతకాలు పెట్టిన నామినేషన్ పత్రాలను మాత్రమే ఆమోదించాలని అన్నారు. అభ్యర్థి ఎన్ని వార్డులలో నైనా నామినేషన్ దాఖలు చేయవచ్చని, కానీ ఉపసంహరణ గడువు లోపు పోటీ చేసే వార్డు మినహా మిగిలిన వార్డు లలోని నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవాలని అన్నారు.

నామినేషన్లు స్వీకరించిన తర్వాత అభ్యర్థికి స్క్రుటిని తేదీ, సమయంతో కూడిన రిసిప్ట్ అందించాలని, స్క్రుటిని తర్వాత అసంపూర్ణంగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్ పత్రాలను తిరస్కరించాలని, నామినేషన్ల తిరస్కారం పై అప్పీల్ చేయవచ్చని, ఈ అప్పీల్స్ ను సంబంధిత అధికారులు ఆరవ రోజు సాయంత్రం 5 గంటల లోపు డిస్పోస్ చేయాలని, 7వ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుందని, 3 గంటల తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 3 జిల్లాల ఫ్రెండ్లీ బాలికల క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సునీల్ రెడ్డి

ఖమ్మం ఫిబ్రవరి.11 ( వాయిస్ టుడే ) : ప్రతి ఒక్క క్రికెట్ క్రీడాకారిణి భారత క్రికెట్ ప్లేయర్ గొంగిడి త్రిషను ఆదర్శంగా తీసుకొని క్రికెట్ రంగంలో ముందుకు సాగుతూ తమ లక్ష్యాలను చేరుకోవాలని ఖమ్మం జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట 3 జిల్లాల అండర్ 14 బాలికల విభాగ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడల ప్రావిణ్యతను క్రీడలలో గల మెళకువలను సూచించి మాట్లాడారు.. ప్రతి విద్యార్థికి విద్య ఎంతో అవసరమని ఆ విద్యతోపాటు క్రీడలు కూడా తప్పనిసరిగా మారాయని ఆయన అన్నారు. క్రీడలు శరీర సౌష్టవంతో పాటు ఆరోగ్యాన్ని అందిస్తూనే.. భవిష్యత్తులో సర్కారీ కొలువులు కొట్టట్టేందుకు స్పోర్ట్స్ దృవపత్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతో పాటు వారికి నచ్చిన, ఆసక్తిగల క్రీడా రంగంలో రాణించే విధంగా తల్లిదండ్రుల కృషి ఉండాలని ఆయన సూచించారు. ఈ పెండ్లి క్రికెట్ టోర్నమెంట్ లో ఖమ్మం జిల్లా క్రీడాకారిణి యమున 95 పరుగులు సాధించి టోర్నమెంట్ కి ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కోచ్ లు మహమ్మద్ మతీన్, గౌస్, ఉపేందర్, సీనియర్ ఉమెన్ క్రికెటర్ పద్మ, శివ క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పీఎంఏవై - జీ వివరాలేంటి ?

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



ఖమ్మం, ఫిబ్రవరి 11 ( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ( పీఎంఏవై -జీ ) పై కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలు ఏమిటని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. లోక్ సభలో మంగళవారం ప్రశ్నించారు. గత మూడేళ్లలో కేటాయించిన నిధుల వివరాలను అడిగారు. దీనికి కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ (పీఎంఏవై -జీ ) పథకం ద్వారా 2016 -17, - 18 ఆర్థిక సంవత్సరాల్లో 70,674 గృహాల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు తొలి విడతలో రూ.190. 79 కోట్లను కేటాయించినట్లు చెప్పారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదని, దీంతో ఆ ప్రభుత్వానికి నిధుల కేటాయింపు నిలిపివేసినట్లు తెలిపారు. ఆ ప్రభుత్వం.. 2018-19 వరకు సర్వేను కూడా నిర్వహించలేనందున.. అర్హులైన కుటుంబాలను గుర్తించలేకపోయారని చెప్పారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో పీఎంఏవై -జీ అమలుకు సముఖత వ్యక్తం చేసిందని తెలిపారు. అందుకే..అర్హులైన పేదలకు లబ్ధి కలిగేలా.. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారం ఉంటుందని.. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి వివరించారు.

## చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడి పై దాడికి ఖండన

**నిందితులను కఠినంగా శిక్షించాలి: యండి.ఉస్మాన్ ఖాన్**



ఖమ్మం , ఫిబ్రవరి 11 ( వాయిస్ టుడే): మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడి పై జరిగిన దాడి అత్యంత హేయమని, రామరాజ్యం ముసుగులో రౌడీ మూకల దాడి తీవ్ర ఖండనీయమని సీనియర్ జర్నలిస్టు యండి. ఉస్మాన్ ఖాన్ అన్నారు. తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న రంగరాజన్ లౌకికవాది, ప్రజాస్వామ్యవాది, పరమత సహనం కలిగిన వ్యక్తి అని అన్నారు. అలాంటి వ్యక్తిపై మతోన్మాద మూకలు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పూజారులపై, మరెవరిపైనైనా ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మతం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొందరు మతోన్మాదులు ఎంత విద్వేషం వెళ్ళగక్కుతున్నా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం వల్లనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆరోపించారు. చిలుకూరు బాలాజీ ప్రధాన పూజారిపై జరిగిన దాడి అలాంటి ధైర్యమేనన్నారు.

## కూరాకుల మల్లేష్‌కు పరామర్శ

**జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

పాలేరు, ఫిబ్రవరి 11(వాయిస్ టుడే) ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన కురాకుల మల్లేష్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ కు గురై మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ వెంటనే హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వారికీ, వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం. శేషిరెడ్డి,కొక్కు రాజు,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



# సకల మానవాళి కోసమే దివ్య ఖురాన్

**శాంతియుత ప్రపంచమే ఖురాన్ సందేశం**

**తల్లులే పిల్లల తొలి గురువులు**

**మొహమ్మద్ ప్రవక్త అడుగుజాడలే స్ఫూర్తి దాయకం.**

**అదృష్టవంతులే హాఫిజ్ లౌతారు**

**ప్రపంచ ప్రసిద్ధ ఇస్లామిక్ పండితులు**

**పి యం . ముజమ్మిల్ సాహెబ్ రషాది వాల జాహి**







ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 11 ( వాయిస్ టుడే): కుల మత వర్గ విభేదాలు లేకుండా సకల మానవాళి కోసమే దివ్య ఖురాన్ ఆవిర్భవించిందని , శాంతియుత ప్రపంచమే ఖురాన్ ముఖ్యమైన సందేశమని , నేటి పిల్లలు రేపటి పౌరులు ఆ పిల్లలు మంచి పౌరులుగా ఎదగడం వెనుక మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని , పిల్లల తొలి గురువులు తల్లులు మాత్రమేనని , ప్రపంచ రుగ్మతల నివారణకు చిట్ట చివరి ప్రవక్త మహమ్మద్ అడుగుజాడలే స్ఫూర్తిదాయకమని ప్రపంచ ప్రసిద్ధ ఇస్లామిక్ పండితులు పి యం. ముజమ్మిల్ సాహెబ్ రషాది పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం మహబూబాబాద్ జిల్లా , తొర్రూరు రోడ్డు , బీసీ కాలనీలో గల మదర్సే ఇస్లామియా మిన్హాజుల్ ఉలుమ్ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమం ముఫ్తీ అబ్దుల్ కరీం ఖాస్మీ పర్యవేక్షణ , సిరాజుల్ ఉ లుమ్మ్ వరంగల్ కరస్పాండెంట్ మౌలానా ఫసియుద్దీన్ ఖాసమి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పి యం ముజా మ్మిల్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ బోధనలు , శాంతి సందేశం కుల మత వర్గ విభేదాలకు అతీతంగా సకల మానవుల కోసం ఉద్దేశించబడిందని , దీనిని ప్రచారం , వ్యాప్తి చేయడం ముస్లింల కర్తవ్యం అన్నారు. మన దేశంలో మదరసాలు ఈ విషయం లో పోషిస్తున్న పాత్ర ప్రశంసా నియం, ఎంతో అదృష్ట వంతులే హాఫిజ్ లు రూపొందించ బడుతారని తెలి పారు. దేశం లో , ప్రపంచం లో శాంతి, సామ రస్య వాతా వరణం స్థాపనకు, ప్రపంచ రుగ్మతల నివారణకు ఖురాన్ సందేశాలతో పాటు మానవాళి ఆఖరి ప్రవక్త మహమ్మద్ అడుగుజాడలే మనకు స్ఫూర్తిదాయకమన్నారు. నేటి పిల్లలు రేపటి పౌరులుగా మారడం సహజమైన ప్రక్రియ కాగా ఆ పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనది అని పేర్కొన్నారు. ఎందుకంటే పిల్లల తొలి గురువులు తల్లులే అని వివరించారు. ఒక పురుషుడు చదువుకుంటే ఆ కుటుంబం అదే స్త్రీ చదువుకుంటే ఆ సమాజం ప్రభావిత మవుతుందన్నారు. స్త్రీలు తమ ఒడులను పాఠశాలలుగా మార్చుకొని పిల్లలకు చిన్నప్పటినుండే ఇస్లామిక్ చదువులు , సంస్కృతి , సాంప్రదాయాలు నేర్పాలని , దివ్య ఖురాన్ పఠనం, మహమ్మద్ ప్రవక్త స్ఫూర్తిదాయక జీవిత చరిత్రను చదువుకునేందుకు అలవాటు చేయాలని సూచించారు. దేశంలో మదర్సాలు చేస్తున్న సేవ సాటి లేనిదని , శాంతి సామరస్యం సౌభాగ్యం కోసం పాటుపడుతున్న మదర్సాల పాత్ర ఎంతో ప్రశంసనీయమన్నారు. తల్లులు , మదర్సాలు చేస్తున్న ఈ కృషి శాంతియుత సమాజం ఏర్పడటానికి దోహదపడుతుందన్నారు. సిరాజుల్ ఉలుమ్ కరస్పాండెంట్ మౌలానా ఫసియుద్దీన్ ఖాస్మీ మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలు డాక్టర్లుగా ఇంజనీర్లుగా మారినప్పుడు వ్యక్తం చేసే సంతోషం కన్నా తమ పిల్లలు హాఫీజ్ లు గా మారినప్పుడు వ్యక్తం చేసే సంతోషం ఎంతో గొప్పది అన్నారు. కాగా , దశాబ్దాల కిందట మహబూబాబాద్ లో ప్రారంభించిన ఈ మదర్సా మహబూబాబాద్ జిల్లా వాసులకే కాకుండా వరంగల్ జిల్లా వాసులకు కూడా చదువులు చెప్పిందని , మదర్సా మిన్ హాజ్ ఉలు మ్మ వ్యవస్థాపకులు , కరస్పాండెంట్ మౌలానా మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ రషిది ఖాస్మి అనారోగ్యాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా పీఎం ముజమిల్ , ఫసియుద్దిన్ లు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షించారు. తొలుత దివ్య ఖురాన్ పఠనం తో ప్రారంభం కాగా ఖురాన్ కంఠస్థం చేసిన విద్యార్థులైనా హాఫిజ్ లకు ఆఖరి పాఠాన్ని మౌలానా ఫసియుద్దిన్ చెప్పగా పలువురు హాఫీజు లకు పూలమాలలతో , మెమొంట్లతో , శాలువలతో సత్కరిస్తూ బహుమతులను అందజేశారు. నగదు బహుమతులు కూడా పంపిణీ చేశారు. జమియత్ ఉ లేమా ఎ హింద్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉపాధ్యక్షులు మౌలానా కలీం ముద్దీన్ సాహెబ్ , మౌలానా అతికుర్ రహమాన్ , అబ్దుల్లా శాస్త్రి లు ప్రసంగించగా కార్యక్రమంలో ఆవామే ఎ హింద్ వెల్ఫేర్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ ఆహ్మద్ , ఎన్ఆర్ఐ హాఫిజ్ అబ్దుల్ మన్నాన్, ముఫ్తీ గౌస్ , మౌలానా అబ్దుల్ అజీమ్ ఖాస్మి తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

**మిర్చి రైతును ఆదుకోకుంటే ఆందోళన**

**వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదు**

**రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు**



ఖమ్మం, ఫిబ్రవరి 11 ( వాయిస్ టుడే ): మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మిర్చి ధరను స్థిరీకరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల ధరలను స్థిరీకరించకపోవడం వల్లే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి ధరలు పతనమై రైతులు తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు రోజు రోజుకు తగ్గుముఖం పడుతున్నాయని తద్వారా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు రైతు వద్ద ఉన్నప్పుడు ఒక ధర రైతు చేయి దాటగానే వ్యవసాయ ఉత్పత్తులకు ఎలా రెక్కలు వస్తున్నాయని హేమంతరావు ప్రశ్నించారు. రైతు వద్ద ఉన్నప్పుడు లేని ధర రైతు చేయి మారగానే ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. మిర్చి ధరకు సంబంధించి తక్షణం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, రైతులను విస్మరిస్తే పతనం తప్పదని హేమంతరావు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి ధర కోసం త్వరలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా హేమంతరావు తెలిపారు.



## ఆలయంలో సమన్వయ సమావేశం

రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో గల శ్రీ. రాజరాజేశ్వర నాగ ఆలయం లో మహాశివ రాత్రి జాతర నిర్వహణ ముందస్తు సమన్వయ సమావేశం మండల తహాశీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాం అధ్యక్షత నిర్వహించారు. అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జాతర నిర్వహణ ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాయికల్ మండల ప్రజా పరిషత్ అధికారి సుశ్మ వైద్యాధికారి సతీష్, సబ్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలీసు సుధీర్ రావు డిప్యూటీ తహసీల్దార్ గణేష్. పంచాయతి. రాజ్ ఇంజనీర్ ప్రసాద్, ఆలయ కార్య నిర్వాహణాధికారి. విధ్యుత్ శాఖ. రాజేశం. ఫైర్ శాఖ, రామ శాఖ, ఆలయ అర్చకులు, రాజేశ్వర్ శర్మ. ఆలయ కమీటి సభ్యులు రాము, మరియు సభ్యులు, రాజరెడ్డి, నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లు బత్తిని రాజేశం, బెక్కం తిరుపతి మన్నే గుండ్ల వెంకమ్మ-నర్సయ్య, మీనుగు అంజయ్య, దనకంటి ప్రవీశ్, కాశిరెడ్డి రాజరేడ్డి తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

**- ప్రగతి ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్**

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల నలభై వ వార్షికోత్సవ వేడుకలను ప్రగతి విజయ యానం" అనే పేరుతో ఆర్ ఆర్ కన్వెన్షన్ లో అట్టహాసంగా నిర్వహించారు. ఇట్టి సందర్భంగా పాఠశాల ప్ బాలే మాట్లాడుతూ నలభై సంవత్సరాలు విద్యారంగ చరిత్రలో ఎందరో విద్యార్థులను గొప్పవారీగా కీర్తి దిద్దిన ఘనత ప్రగతికి దక్కిందని, ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, చదువుపై మక్కువను ఏర్పర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఊరు పల్లెటూరు... జానపద పాటలు.దేవుళ్ల పాట ఆహుతలను మైమరిపింపజేశాయి. అనంతరం పాఠశాల పోషకు లకు విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేశారు అనంతరం ఉపాధ్యాయ బృందాన్ని శాలువతో సన్మానించారు. ఉపాధ్యాయ బృందం పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ , అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ ఉపాధ్యాయ బృందము పోషకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక

రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే)బీ మందమర్రి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడిగా కందికొండ వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా తూమల శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా ముత్యాల సదానందం, ఉపాధ్యక్షులుగా దాగం తిరుపతి, ఆవుదుర్తి శంకర్, గౌరవాధ్యక్షులుగా మందపల్లి సత్యనారాయణ , ఎనుగందుల లింగయ్య, గౌరవ సలహాదారులుగా చిప్ప బత్తుల రాజమౌళి, కంది లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిలుగా తూముల భవిష్యత్, ముత్యాల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా శ్రీ గాది శ్రీకాంత్, సురేష్, మందపల్లి మహేందర్, సురేష్, సంపత్ ,సత్యనారాయణ, కోటేష్, శరత్ కుమార్ ,కిరణ్ సతీష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విజిగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు విజిగిరి స్వామి, మందమర్రి పట్టణ అధ్యక్షులు మురారి రవి ,ప్రధాన కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి ధరలు పెంచాల్సిందే..

**మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలి.**

**గిట్టుబాటు ధర కోసం**
**మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి**

**క్వింటాకు రూ.25వేల పైన చెల్లించాలని డిమాండ్**

**లేనిపక్షంలో ఆందోళనలు**
**తీవ్రతరం చేస్తామని హెచ్చరిక**

**17న తెలంగాణ రైతుసంఘం**
**ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా**

**సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి**
**నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 11( వాయిస్ టుడే): మిర్చి ధరల క్షీణతపై రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. తెగుళ్ల తీవ్రత, గణనీయంగా పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో క్వింటాకు కనీసం రూ.25వేలు చెల్లిస్తేనే రైతులకు కొంతమేరకైనా గిట్టుబాటు అవుతుందన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటాల్ రూ.23వేలు ధర ఉందని గుర్తు చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరవ చూపి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులతో కలిసి నున్నా నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం మార్కెట్‌కు సోమవారం ఒక్కరోజే లక్ష బస్తాలకు పైగా మిర్చి అమ్మకానికి వచ్చిందన్నారు. జెండా పాట రూ.14వేలకు పైగా పలికినా అధిక భాగం మిర్చిని క్వింటాల్ రూ.13వేలలోపు ధరకే కొనుగోలు చేశారని తెలిపారు. పంట తెగుళ్ల బారిన పడటంతో నాణ్యత లేదనే పేరుతో క్వింటా రూ.6-8వేలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. పెట్టుబడులు కూడా పూడే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారని, జిల్లాలో ఇటీవల ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బాణోత్ ధర్మా ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేస్తే 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. దానిని ఖమ్మం మార్కెట్‌లో రూ.11వేలకు విక్రయించాడని, ధర బాగా తగ్గిందనే మనోవ్యథతో చేను దగ్గరకు వెళ్లి గుండెపోటుతో మరణించాడని వివరించారు. అంతకుముందు కూసుమంచిలో ఓ రైతు, రఘునాథపాలెం మండలం రేగులచలకకు చెందిన మాధవరావు, కోటపాడు రైతు భూపతిరావు ఇలా ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. సీపీఐ(ఎం) బృందం మార్కెట్‌ను సందర్శించినప్పుడు రోజుండే ధర కన్నా రూ.వెయ్యి అదనంగా పెంచుతున్నారని తెలిపారు. ఆ తర్వాత మళ్లీ యథాస్థితేనని చెప్పారు.దీనిపై జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు నష్టపోకుండా చూడాలని, మద్దతు ధర చెల్లించాలని ఆదేశాలిచ్చినా ఉపయోగం లేదన్నారు.

## మిర్చి బోర్డు ఏర్పాటుకు డిమాండ్..

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుకొచ్చి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేస్తే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందని, ప్రయివేటు వ్యాపారులు సైతం మంచి రేటు పెడతారని చెప్పారు. రైతులు తిరుగుబాటు చేస్తే తప్ప ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో రైతులు ఆందోళనలతో మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా ఖమ్మం మార్కెట్లో మిర్చి కొనుగోళ్లు జరిపిన సందర్భాలు ఉన్నాయన్నారు. సుగంధ ద్రవ్యాల జాబితాలో ఉన్న మిర్చి బోర్డు ప్రస్తుతం కేరళలో ఉందని, మద్దతు ధర కోసం దానిని ఏపీ, తెలంగాణ సరిహద్దులో ఉన్న ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం నుంచి మిర్చి రైతులతో సమావేశాలు నిర్వహించి ఆందోళనలకు సమాయత్తం చేస్తామన్నారు. మిర్చి ధరలపై తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని, ఇప్పటికే వరికి అది కూడా సన్నాలకు మాత్రమే ఇస్తున్న బోనస్‌ను కూడా సకాలంలో చెల్లించాలని కోరారు. వరితో పాటు మిగిలిన ఆహార పంటలన్నింటికీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

కామారెడ్డి వాయిస్ టుడే పీబ్రవరి 11: మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం ఎల్లారెడ్డి, మధ్యాహ్నం బాన్సువాడ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ తీరుతెన్నులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల్సి ఉంటుందని, ఎన్నికల నియమ నిబంధనల మేరకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని అన్నారు. శిక్షణ తరగతుల్లో వివరించిన ప్రతీ అంశాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదువుకుని ఎన్నికల మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు . ఏమైనా సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. నామినేషన్లు, స్క్రూటినీ, అప్పీలు వంటివాటికోసం సమయ పాలనను పక్కాగా పాటించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షరమాల క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట రోజువారీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆర్డీఓ ప్రభాకర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మాస్టర్ ట్రైనర్స్ నాగరాజు, సురేందర్, శ్రీనివాస్ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ స్వామి అర్చకుని పరామర్శించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటుపల్లి రమణారెడ్డి



కామారెడ్డి వాయిస్ టుడే పీబ్రవరి 11: చిలుకూరి బాలాజీ దేవాలయ పూజారి రంగరాజన్ గారిపై దాడి జరిగిన విషయం తెలుసుకొని పూజారి రంగరాజన్ గారిని కలిసి భారతీయ జనతా పార్టీ దాడిని ఖండిస్తుందనీ, రామ రాజ్య స్థాపన కి సహనం అవసరం అని, అంతే కానీ ఇలాంటి దాడులు పునరావృతం అయితే స్పందన వేరేలా ఉంటుదని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గారు హెచ్చరించారు..

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

కామారెడ్డి వాయిస్ టుడే పీబ్రవరి 11బీ కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఔట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ కోరారు. సోమవారం జిల్లా అటవీ శాఖ అధికారి బొగ నిఖిత ఆధ్వర్యంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అరుణ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్. కోశాధికారి రాజేందర్, ఉపాధ్యక్షులు అంజయ్య, మునీర్, విక్రమ్ ఉన్నారు.



# కలవరపెడుతున్న కల్తీ కల్లు..

# అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న వైనం



కామరెడ్డి జిల్లాలోని ప్రతి గ్రామంలో పొద్దున్నే ఛాయ్ తాగినట్టుగా చాలా మంది కల్లు తాగుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కల్తీ కల్లు విక్రయిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొంతమంది వ్యాపారులు, కార్మికులు, కూలీల కడుపులు కొడుతూ అడ్డంగా సంపాదిస్తున్నారు. వింత మత్తుకు అలవాటు చేసి వారి కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. ఒళ్ళు గుల్ల చేసి ఆసుపత్రుల చుట్టూ తిప్పుతున్నారు. రాజకీయ నాయకులు, అధికారుల అండదండలతో కేసుల నుంచి తప్పించుకొని దర్జాగా తిరుగుతున్నారు. ఇంత జరుగుతున్నా ఏ నాయకుడు పట్టించుకోడు. ఏ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కల్తీ కల్లు తాగి పిచ్చి పట్టినట్టుగా ప్రవర్తిస్తూ దాదాపు అనేక మంది ఆసుపత్రుల పాలవుతున్నారు.

**వచ్చేది కొంత.. తయారయ్యేది కొండంత**

వ్యాపారులు మత్తు కోసం ఇందులో రకరకాల రసాయనాలు కలుపుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. 10 లీటర్ల స్వచ్ఛమైన కల్లుకు 150 లీటర్ల నీళ్లు, మత్తు కోసం ఆల్రో జోలం, డైజోఫాం, క్లోరో హైడ్ తదితర నిషేధిత మత్తు రసాయనాలు కలుపుతున్నారు. 5 శాతం మేర మాత్రమే స్వచ్ఛమైన కల్లు విక్రయిస్తున్నారు. మిగిలిన 95 శాతం కల్తీనే. అంతేకాకుండా అమ్మోనియం మిశ్రమ రసాయనాలు, సోడాయాష్, కుంకుడుకాయ రసం వాడుతున్నారు. దీనివల్ల నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కళ్లు పోవడం, మెదడు సరిగా పని చేయకపోవడం, ్ఞపక శక్తి తగ్గిపోవడం, మూత్ర పిండాల వ్యాధులు, జీర్ణకోశ సంబంధిత వ్యాధులు ప్రాంతాలు సైతం పోతున్న ఘటనలు సంభవిస్తున్నాయి.

కల్లుగీత కార్మికులకు లైసెన్స్ ఇవ్వాలి. అయితే కొంత మంది పలుకుబడిని ఉపయోగించే లైసెన్స్ తీసుకొని ఇతర వ్యక్తులకు అమ్ముకుంటున్నారు. దీంతో ఆ వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఓ కల్లు దుకాణం లైసెన్స్ దారులందరూ కలిసి ఏర్పాటు చేసుకుంటారు. వారు ఈత చెట్ల ద్వారా తెచ్చే స్వచ్ఛమైన కల్లును విక్రయించాలి. కానీ వారంతా ఓ గుత్తేదారుడు ఎన్నుకొని, అతని వద్ద ఇంతో అంతా ఆ వ్యాపారికి మద్యం ప్రియులకు అవసరమైన కల్లు లేకపోవడంతో కల్తీకి అలవాటు చేస్తున్నారు. ఓ పంచాయితీకి లైసెన్స్ తీసుకొని నాలుగైదు కల్లుడు కాణాలు నిర్వహిస్తున్నారు. ఆల్ఫాజోలం, క్లోరో హైడ్రేడ్ తదితర వంటి మత్తు పదార్థాలు కలుపుతూ ప్రజలకు కిక్కు పెంచి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒక్కరోజు తాగకపోయినా వారు పిచ్చి పట్టినట్లు వ్యవహరిస్తుంటారు.

గతంలో ఇలాంటి సంఘటనలు కూడా చోటు చేసుకుంది. మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ.. కామారెడ్డి నియోజకవర్గంలో కల్తీకల్లు ఏరులైపారుతోంది. పట్టించుకునే నాథుడే లేకపోవడంతో గుప్పుమంటోంది. విచ్చల విడిగా కల్లు దుకాణాలు పెరిగిపోవడంతో జనం మత్తులో మునిగి తేలుతున్నారు. ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల కల్తీకల్లు ప్రాణాలు తీస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కల్లును కల్తీ చేసి యదేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నా అబ్బే అదేం లేదంటున్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు, కల్తీ కల్లు సేవించి ఎంతో మంది అనారోగ్యానికి గురై మరణించిన పట్టించుకోవడం లేదు. మరోవైపు రాజకీయ పలుకుబడితో అధికారులు వారి జోలికి వెళ్లడం లేదు. దీంతో కల్తీ కల్లు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా గ్రామాల్లో కల్తీ కల్లు అమ్మకాలపై నిఘా పెట్టాలని స్థానికులు పేర్కొంటున్నారు.

# ఖరీఫ్ పంట కాలంలో ధాన్యం సేకరణ చేసినట్లుగా..
# యాసంగిలో అధిక ధాన్యం దిగుబడిని జాగ్రత్తగా సేకరణ చేయాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాసంగి(రబీ) 2024-25 కు సంబంధించి ధాన్యం సేకరణ గురించి సన్నాహక సమావేశం మంగళవారంరోజు రాయగిరిలోని లింగ బసవ గార్డెన్ లో జరిగింది.ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి ఈ సమావేశానికి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలంలో ధాన్యం సేకరణ సజావుగా జరిగిందని , అదేవిధంగా రానున్న యాసంగి పంట కాలంలో అధిక దిగుబడి రానున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఇప్పటినుంచి ధాన్యం సేకరణకు సంబంధించిన సన్నాహాలు చేయాలని సూచించారు.గత సీజన్ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు తల ఎత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఏజెన్సీ అధికారులు మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, గ్రామస్థాయిలో క్రమ పద్ధతిన దశలవారీగా కోతలు జరిగే టందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దాని కొరకు హార్వెస్టర్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయమని సూచించారు.

జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ రానున్న రబీ సీజన్లో గత సీజన్ కంటే రెట్టింపు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నందున దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మరియు మిల్ పాయింట్లలో సరిపడు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రానున్న వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో మంచినీటి వసతి మరియు టెంట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా ఈ సీజన్లో అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి కేంద్రం కు అనువైన ఎగువ ప్రాంతంలో ఉన్న స్థలాన్ని గుర్తించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఒక్కొక్కరికి 30 చొప్పున టార్పాలిన్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. జిల్లాలో సుమారు 395 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి వచ్చిన ధాన్యాన్ని క్రమ పద్ధతిలో తగు నాణ్యత పరిమాణాలతో తీసుకోవాలని , అదేవిధంగా కేంద్రం నిర్వహణలో ప్రముఖమైన బుక్ కీపింగ్ ట్యాబ్ ఎంట్రీ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ధాన్యం చెల్లింపుల విషయంలో వెనువెంటనే ఓపిఎంఎస్ లో టాబ్ ఎంట్రీ చేసి రైతులకు 48 గంటల్లో వారి ఖాతాలకు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచుల నిర్వహణ ముఖ్యమైనందువలన ఆ ప్రక్రియను సరిగా నిర్వహించాలని కోరారు. మిల్లర్ల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి గాను నాణ్యమైన తూర్పార పట్టిన ధాన్యాన్ని తగినంత తేమశాతంతో కొనుగోలు చేసి పంపాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా సహకార అధికారి శ్రీధర్,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, జిల్లా కోపరేటివ్ అధికారి రవీందర్, సహాయ పౌర సరఫరాల అధికారిని రోజా , జిల్లాలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,ఇతర అధికారులు హాజరయ్యారు.

## ఇసుక అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పనిసరి: జిల్లా ఎస్పీ డి. జానకి




వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 11 : పాలమూరు జిల్లా పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ ఒక మీడియా ద్వారా వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

### ఇసుక రవాణా చేసే వారికి ప్రభుత్వం అనుమతులు తప్పనిసరి

అనుమతులు ఉన్నవారికి మాత్రమే ఇసుక రవాణా, విక్రయించేందుకు హక్కు ఉందని, ఇతరులెవరైనా తాము సబ్ కాంట్రాక్టర్స్ అంటూ ఇసుక రవాణాకు పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా పాలు పడితే , 100 నంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చేయగలరని తెలియజేశారు.



## కామర్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

- సిరామిక్స్ పరిశ్రమ సందర్శన తయారీపై అవగాహన
- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి హాజరు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 11 2025 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో అభ్యసిస్తున్న డిగ్రీ కామర్స్ విద్యార్థులకు కామర్స్ విభాగ అధిపతి మేడ తిరుపతి క్షేత్ర పర్యటన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇందులో భాగంగా మందమర్రి మండలంలోని అందుగులపేటలో గల సాయి నందిని సిరామిక్స్ పరిశ్రమను విద్యార్థులు సందర్శించారు. సిరామిక్సులో తయారయ్యే వస్తువులు, ఉత్పత్తులు, అమ్మకాలు, దిగుబడులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ ఫీల్డ్ ట్రిప్ కార్యక్రమం ద్వారా తమకు కామర్స్ సబ్జెక్టు పరంగా ఎంతో నైపుణ్యం కలిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగ అధిపతి మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ రేష్మ, కామర్స్ లెక్చరర్ మహమ్మద్ రఫీ, అధ్యాపకులు పైడాకుల రవి, సునీల్, వంశీకృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు, సాయి నందిని సిరామిక్స్ వ్యవస్థాపకులు గోపాల్ జాజు తదితరులు పాల్గొన్నారు.

## బలవంతపు భూసేకరణ ను నిలిపివేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్



భద్రాచలం, ఫిబ్రవరి 11 ( వాయిస్ టు డే ) ఏదో ఒక పేరు తో ప్రభుత్వాలు రైతుల నుండి బలవంతం గా భూములు లాక్కోనే ప్రక్రియ ను నిలిపి వేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలను సమీకరించి తామే అడ్డుకుంటామని అన్నారు. భూమి, ఉపాధి సమస్యలను పరిష్కరించకుంటే బెంగుళూర్ లో ఫిబ్రవరి 12 నుండి జరిగే గోబుల్ ఇన్వెస్టర్స్ సమ్మేట్ ను అడ్డుకుంటామని వెంకట్ హెచ్చరించారు. వేలది మంది రైతులు, వ్యవసాయ కార్మికులు బలవంతపు భూ సేకరణ కు వ్యతిరేకం గా పోరాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. భూ సేకరణ, భూ పంపిణీ వంటి అంశాల్లో బీజేపీ కి, కాంగ్రెస్ కు తేడా లేదని ఆయన విమర్శించారు. మూడు రోజులు గా బెంగుళూర్ లోని ఫ్రెడం పార్క్ లోనే వంటా వార్పు తో ప్రజలు తమ నిరసన వ్యక్తం చేస్తున్నా అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవటం శోచనీయం అని అన్నారు. ఈ ఉద్యమానికి వ్యవసాయ కార్మిక సంఘం తరపున వెంకట్ సంఘీభావం ప్రకటించారు. కర్ణాటక రైతులు, వ్యవసాయ కార్మికులు నిరవధిక సామూహిక నిరసన ధర్నాను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. భూమి, గృహ హక్కులు, పంటలకు గిట్టుబాటు ధరలు, రుణ మాఫీ వంటి డిమాండ్లను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాంఢ్ చేశారు.

## రామరాజ్యం ముసుగులో చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నాం

### సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



కామారెడ్డి వాయిస్ టుడే, పిబ్రవరి 11 : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ గారు ఎంతో కృషి చేశారు రంగరాజన్ గారు లౌకికవాది ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునే చర్యగా ఉందన్నారు ముఖ్యంగా రంగరాజన్ పై దాడి చేసిన వ్యక్తులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు పెట్టి మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలని పూజారులపై ఇటువంటి దాడులు మళ్లీ జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు మతోన్మాదం పేరు పై దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు మతోన్మాద ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు మళ్లీ ఆయన మీదనే విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

### సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

సూర్యాపేట, ఫిబ్రవరి11(వాయిస్ టుడే ప్రతినిధి): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెఫర్ ఇంటర్ నెట్ డే అనేది ఆన్ లైన్ భద్రత, డిజిటల్ సంరక్షణ ప్రాధాన్యతను ప్రజలకి అవగాహన కల్పించటానికి చేపడుతున్న కార్యక్రమం అని అన్నారు.ఆధార్, పాన్ లేదా బ్యాంక్ వివరాలకు సంబందించిన ఓ టి పి ని ఎవరైనా ఫోన్ లో అడిగితె చెప్పవద్దని, డబ్బులు చెల్లించ్చేటప్పుడు %ు=% కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లించాలని, ఆన్ లైన్ లో ఎవరికి వ్యక్తగత సమాచారం పంచుకోరాదని,తెలియని వారు ఏమైనా ఆన్ లైన్ లింక్ లు పంపితే వాటిని వెంటనే తొలగించాలని,ఆన్ లైన్ లో తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ ఆదాయం వస్తదనే అఫర్లను నమ్మవద్దని ఈ సందర్భంగా సూచించారు. సైబర్ నేరాల వళ్ళ ఎవరికైనా సమస్య ఏర్పడితే వెంటనే టోల్ ప్రి నెంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని తదుపరి అధికారులు సమస్యని పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. సైబర్ హైజీన్ అనేది వ్యక్తులు తమ ఫోన్, కంప్యూటర్ తదితర పరికరాలలో వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకింగ్, మాల్వేర్ వంటి వాటి నుండి సంరక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్ టిడెంట్లు శ్రీనివాస రాజు , పద్మారావు, యల్ డి యం బాపూజీ, ఈ డి యం గఫార్,%చీ×జ% సిబ్బంది అర్షద్, లావణ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బిఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ

భద్రాచలం, ఫిబ్రవరి 11 ( వాయిస్ టు డే ). గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫకమైందని బిఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ విమర్శించారు. భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మానె రామకృష్ణ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గులాబీ సైన్యం సత్తా చాటాలని పేర్కొన్నారు. భద్రాచలం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని. కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకతే బిఆర్ఎస్ గెలుపుకు నాంది పలుకుతుందని అన్నారు.భద్రాచలం మండలంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిఆర్ఎస్ కృషి చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే ప్రతి వ్యక్తి కేసీఆర్ అనే భావనతో ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బారాస గెలుపునకు ప్రతీ కార్యకర్త శక్తివంతన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, కొల్లం జయ ప్రేమ్ కుమార్, పడిసిరి శ్రీనివాస్, బత్తుల నరసింహులు, గుంజా ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, మురాల డానియల్ ప్రదీప్, బద్ది బాబి, రాఘవ, రవి కిరణ్, గోసుల శ్రీను, గణేష్, సుబ్బారావు, సమర్ కుమార్, పితాని భాను ప్రసాద్, మండల మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, ప్రియాంక, రమాదేవి, సలోమి పాల్గొన్నారు.




### బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా
## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 11 2025: (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు ఈగురపు భాస్కర్, పోతరాజుల తిరుపతి, ఆరేల్లి కుమార్, ఎస్ డి జిలాని, ఉమేష్ గౌడ్, దాతలు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘన లో మహిళకు 50 వేల జరిమానా

### గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్

వాయిస్ టుడేప్రతినిధి ఫిబ్రవరి 12 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అక్కన్నపేట మండల కుందనవానిపల్లె గ్రామనికి చెందిన బాణోతు సుగుణ అను మహిళ గతంలో గుడుంబా తయారీ చేసి అమ్ముతూ పట్టుబడగా అక్కన్నపేట తహసీల్దార్ ముందు బైండోవర్ చేశామని, ఇటీవల మరోసారి గుడుంబా అమ్ముతూ పట్టుబడి, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు, అక్కన్నపేట తహసీల్దార్ శ్రీ. అనంత రెడ్డి ఆదేశాల మేరకు 50,000/- జరిమానా విధించారని హుస్నాబాద్ ఎక్సైజ్ సీ. ఐ. పవన్ తెలిపారు. ఈ ప్రక్రియలో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్సైలు రూప,దామోదర్ మరియు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. స్టేషన్ పరిధిలో ఎవరైనా గుడుంబా తయారీ, రవాణా, అమ్మకం చేసినా మరియు గుడుంబా తయారీదారులు బెల్లం పటికలు సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అప్పటికీ మారకపోతే పీ. డీ. ఆక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# భక్తి శ్రద్ధలతో భద్రాద్రి హరిహర క్షేత్ర వార్షిక బ్రహ్మోత్సవాలు



భద్రాచలం, ఫిబ్రవరి 11 ( వాయిస్ టు డే ). శబరి గిరీశుడు శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు భద్రాచలం లో బుధవారం భక్తుల భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలు బుధ, గురు వారాల్లో రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. శబరిమల విధానం లో నంబూద్రి ఆధ్వర్యంలో వివిధ హోమాలు, అభిషేకాలు, పూజ కార్యక్రమాలు జరుగుతున్నాయి. పావన గోదావరి నది తీరాన వెలసిన భద్రాద్రి హరిహర క్షేత్రం లో వేంచేసియున్న హరిహర సుతుడు కరిమల వాసుని అయ్యప్ప స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శబరిమల విధానం లో ఆలయ నంబూద్రి అరుణ్ రామచంద్రన్ నేతృత్వం లో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి.

తెల్లవారుజామున 5:30 గంటలకు నిర్మాల్యా దర్శనం( ఆలయము తెరుచుట ) అనంతరం శ్రీఅయ్యప్ప స్వామి, శ్రీ విగ్నేశ్వర స్వామి, శ్రీకుమారస్వామి సరే నాగయక్షి, మాలికాపురోతు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి సన్నిధౌ గణపతి హోమము, మృత్యుంజయ హోమము, సుదర్శన హోమము, చండీగ హోమము జరిపారు. సాయంత్రం మాలికాపురతు అమ్మవారి దేవి ప్రత్యేక పూజ, ధ్వజారోహణం తో మొదటి రోజు కార్యక్రమాలు పూర్తయినట్లు తెలిపారు. గురువారం 108 కలశాల బ్రహ్మ మహా కలశా భిషేకం, అష్టాద్రవ్య హోమములు, పూర్ణాహుతి, ఆశీర్వచనంతో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. అనంతరం శ్రీ శివన్ గురుస్వామి వారి ఆశీర్వాదంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు అడుసుమిల్లి జగదీష్ ఒక ప్రకటన లో తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 12 ఫిబ్రవరి 2025

# గిరిజనులకు ఉపాధి కల్పించే తునికాకు సేకరణ చేపట్టాలి

## అటవీ శాఖ ప్రిన్సిపల్ కన్జర్వేటర్‌కు గిరిజన సంఘం వినతి




భద్రాచలం, ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే) : గిరిజనులు, పేదలకు ఉపాధి కల్పించే తునికాకు సేకరణ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదివాసి గిరిజన సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తూనికాకు సేకరణ కు టెండర్లు పిలిచి నేరుగా ఆకు సేకరించాలని కోరుతూ అరణ్య భవన్ ఎదుట ప్లే కార్డులతో నిరసన తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎం ఆర్ డూబ్రియల్ కు ఆదివాసి గిరిజన సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భం గా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా తునికాకు సేకరణ పై ఆధారపడి ప్రత్యక్షంగా ఐదు లక్షల మంది గిరిజనులు, గిరిజనేతర పేదలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఫిబ్రవరి చివరి వారంలో కొమ్ము కొట్టుడు (ప్రూనింగ్) పనులను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రూనింగ్ తర్వాత 45 రోజులకు తునికాకు ఏపుగా పెరిగి కోతకు వస్తుందని అన్నారు. సకాలంలో ఎక్కువ ప్రాంతాలలో ప్రూనింగ్ జరిగితే ఎక్కువ ఆకు దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా గిరిజన, గిరిజనేతర పేదలకు ఉపాధి ఎక్కువగా దొరుకుతుందని బాబూరావు వివరించారు. తునికాకు సేకరణకు సంబంధించిన ప్రక్రియ లో ఆలస్యం కావడం తో పేదల ఉపాధికి గండి పడే ప్రమాదం ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో కొమ్ము కొట్టుడు పనులు పూర్తి కాకుంటే పెద్ద ఎత్తున కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. తునికాకు సీజన్లో ఒక్కొక్క కుటుంబం రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించు కుంటుందని తెలిపారు. గిరిజనుల జీవితాల్లో ఇదే అత్యధిక సంపాదన గా ఉంటున్నదని తెలిపారు. ఈ తునికాకు సీజన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదివాసి గిరిజనులు పెళ్లి తదితర శుభకార్యాలను ఏర్పాటు చేసుకుంటారని అన్నారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి మొదటివారం నడుస్తున్నప్పటికీ నేటికీ తునికాకు టెండర్లు పూర్తికాలేదని విమర్శించారు. లక్షలాది మంది ప్రజల ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉన్నదని తెలిపారు. ఈ సమయానికి ప్రూనింగ్ పనులు చేపట్టవలసిన అవసరం ఉన్నదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు కార్మికులు ఉపాధి కోల్పోకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండు చేశారు. టెండర్లు నిర్వహించకపోతే అటవీ శాఖ నేరుగా ఆకు సేకరించవచ్చునని అన్నారు. ఏదో ఒకటి సత్వరమే నిర్ణయం తీసుకొని పది రోజులలో ప్రూనింగ్ పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శులు కారం పుల్లయ్య, ఆత్రం ధనుష్, ఎర్మ పున్నం, నాయకులు భాగాల రాజన్న, తొడసం శంభు, ఆత్రం కృష్ణన్న, పొలం రాజేందర్, మాడవి నాగోరావు, విష్ణు, దుగ్గి చిరంజీవి, జగిరి దామోదర్ పాల్గొన్నారు.

## ఏఈవోల సంతకాలు ఫోర్జరీ చేసిన హుస్నాబాద్ వ్యవసాయ అధికారిని సస్పెండ్ చేయాలి

### సీపీఎం నాయకుడు శివరాజ్ డిమాండ్




వాయిస్ టుడే ప్రతి నిధి ఫిబ్రవరి 12 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ మండలంలో పత్తి పంట సాగు చేయకుండా చేసినట్లుగా ఏఈవోల సంతకాలను ఫోర్జరీ చేసి,దళారులతో కుమ్మక్కై వ్యాపారుల పేరు మీద కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కి పత్తికీ ధ్రువీకరణ పత్రాలు రాసి ఇచ్చిన హుస్నాబాద్ ఏవో ను తక్షణమే విధుల నుంచి తొలగించాలి.మండలంలోని ఆయా గ్రామాల్లో ఏఈవోల క్లస్టర్ పరిధిలో వారికి ఎటువంటి సమాచారం లేకుండానే ధ్రువీకరణ పత్రాలపై ఫోర్జరీ సంతకాలు చేసి ఏవో టోకెన్లు లు జారీ చేశారు దళారులు తోటి కుమ్మక్కై 200,300, ఎకరాల పైగా ఫోర్జరీ సంతకాలు చేసి ధ్రువీకరణ పత్రాలు వ్యాపారులకు రాసిచ్చారు. సీసీఐ పత్తి మార్కెటింగ్ అధికారులు, మండల వ్యవసాయ అధికారి వ్యాపారులు, దళారులతో కుమ్మకై ఈ అక్రమాలకు పాల్పడినారు. తక్షణమే జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులను విధుల నుంచి తొలగించాలని, లేనియెడల హుస్నాబాద్ ఏడి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సీజన్ లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలులో చాలా అవకతవకలు జరిగాయని వాటిమీద పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారం లో సీసీఐ అధికారులు, హుస్నాబాద్ మార్కెట్ కార్యదర్శి, వ్యాపారులు,జిన్నింగ్ మిల్లులతో కుమ్మక్కై చాలా అవినీతికి, అవకతవకలకు పాల్పడ్డారని,జిల్లా స్థాయి అధికారులు విచారణ జరిపితే వాస్తవాలు అవినీతి భాగోతం బయట పడుతుందన్నారు.

## సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

### సింగరేణి భవన్‌లో నిర్వహించిన సీనియర్ అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి11: ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి ? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.




## విద్యార్థులు పోటీ పరీక్ష ల్లో తమ ప్రతిభను చాటాలి

### విద్యార్థులు పరీక్షల ద్వారా మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలని వారిలో ఉన్న సృజనాత్మకత ను వెలికితీసేందుకు, ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని, విద్యార్థులు ప్రతిభా పరీక్షలు ద్వారా మానసిక ధైర్యాన్ని పెంచుకుని ఒత్తిడిని తగ్గించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, మైనారిటీ నాయకులు రజాక్ పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశం లో మొట్ట మొదటి విద్యార్థి సంఘం, స్వాతంత్ర పోరాటంలో భరతమాత విముక్తి కోసం బ్రిటిష్ వారిపై అలుపెరుగని పోరాటం చేసి భారతదేశ స్వతంత్రంలో ప్రముఖ పాత్ర పోషించి, ఎందరినో అత్యున్నత మేధావులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని అందరు అభినందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్దులు ఏఐఎస్ఎఫ్ టాలెంట్ టెస్టులో పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఖయ్యూం మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనియమన్నారు. – ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ పదో తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పేపర్ ను రూపొందించామని తెలిపారు. వారి సిలబస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దస్రు, గోవింద్, శ్రీను, అజిత్, రసూల్, వినయ్, నాగరాజు, షాహిద్,రణధీర్, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుగుణంగా విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్.....

సూర్యాపేట, ఫిబ్రవరి11( వాయిస్ టుడే ప్రతినిధి.): ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలు అమలుపరచకూడదని జిల్లా కలెక్టర్ తేజస్నందులాల్ పవర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సూర్యాపేట జిల్లా నందు జడ్పిటిసి , ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్వోలకు, ఎంపీడీవోలకు, ఎంపీవోలకు, నామినేషన్స్, స్క్రుటిని, ఉపసంహరణ, బ్యాలెట్ పత్రాల ముద్రణ , గురించి అలాగే ఆరోలకు సంబంధించిన విధుల గురించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి ఎన్నికల నిర్వహణ తీరుతనులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.త ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వచించాలని, ఎన్నికల నిబంధన గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, రిటర్నింగ్ అధికారులు తప్పక కరదీపికను పూర్తిగా చదవాలని, అప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించగలుగుతారని కలెక్టర్ అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూట్,ని ఉపసంహరణ ప్రక్రియలను ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయపాలన పక్కాగా పాటిస్తూ ఎన్నిక ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాలని, ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన గుర్తుల తో పాటు "నోట" సింబల్ కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఆక్షేపణలకుతావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముందుగా మాస్టర్ ట్రైనింగ్ విప్పర్ల రమేష్ ఎన్నికల నిర్వహణ తీరికనులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జడ్పీ సీఈవో వివి అప్పారావు స్పెషల్ అధికారులు ఆరువోలు ఎంపీడీవోలు, ఎంపీలు పాల్గొన్నారు.

## బైక్‌పై వెళ్తూ గుండెపోటుతో మృతి

కాజీపేట, వాయిస్ టుడే: బైక్ పై వెళ్తూ గుండెపోటు తో వ్యక్తి మరణించిన ఘటన మంగళవారం కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా తిరువూరు కు చెందిన రమణారెడ్డి (55) అనే వ్యక్తి తన భార్య, కుమారుడితో గత కొన్ని ఏండ్లు గా కాజీపేట సిద్ధార్థ నగర్ లో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 8గంటల సమయంలో వ్యక్తిగత పనిమీద తన బైక్ పై ప్రశాంత్ నగర్ కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఫాతిమానగర్ – కాకతీయ యూనివర్శిటీ 100ఫీట్ల రోడ్డుకు ఆనుకొని ఉన్న నాయక్ కార్ వాష్ సర్వీసింగ్ వద్దకు రాగానే గుండెపోటు రావడంతో వెంటనే తన బైక్ ను పక్కనపెట్టి ఒక్కసారిగా కిందపడి కుప్పకూలడంతో అటుగా వెళ్తున్న కొందరు స్థానికులు చూసి వెళ్లి లేపే ప్రయత్నం చేయగా రమణారెడ్డి లో ఎలాంటి చలనం లేకపోవడంతో వెంటనే 100డయల్ చేయగా అక్కడకు చేరుకున్న పోలీసులు రమణారెడ్డి వద్దకు వెళ్లి చూడగా అప్పటికే మృతిచెందాడని నిర్ధారించి ఆయన వద్ద ఉన్న చరవాణితో వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుడు రమణారెడ్డి భార్య వరంగల్ నిట్ లో పీహెచ్‌డీ చేస్తున్నట్లు సమాచారం. రమణారెడ్డి భార్య ఇటీవల అనారోగ్యంతో భాదపడుతున్న నేపథ్యంలో నెలరోజుల క్రితం తన తల్లిగారి ఇంటికి వెళ్లినట్టు స్థానికులు తెలిపారు. అప్పటినుండి రమణారెడ్డి తన 12సంవత్సరాల కొడుకుతో ఉంటున్నట్టు పక్కవారు తెలిపారు. పోలీసులు రమణారెడ్డి మృతదేహాన్ని ఎంజిఎం మార్చురికి తరలించారు.



## దీపాదాస్ మున్షిని కలిసిన ఎమ్మెల్యేలు

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంగళవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో హైదరాబాద్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య లు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

### అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 11: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికల సిబ్బందికి సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని అనుసరించి, జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు మొత్తం 74 మందికి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోలు, ఏపీవోలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నెల 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నంబర్లు అందించి వారితో ఓటింగ్ జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలోనే ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర చారి, ఎన్నికల సూపరిడెంట్ ధారా ప్రసాద్,డి ఎల్ ఎం టి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## దళితులపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

### ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత దళిత సంఘాల నాయకులు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 11 (దేవరకద్ర ) : అడ్డకుల మండలం లో గుడిబండ గ్రామంలో బైండ్ల నరసింహ అనే దళిత కుటుంబంపై దాడి జరిగిన విషయంపై తాసిల్దార్ కు నీతి పత్రం అడ్డకుల మండల కెవిపిఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దళిత కుటుంబం పై దాడి చేసిన వారిని వెంటనే చర్య చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు ఇకపై జరగకుండా ఉండాలని లేని పక్షణ కెవిపిఎస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండలం నాయకులు పాతీరి ప్రసాద్, రామంజి, నరసింహ, శ్రీకాంత్, నగవర్ధన్ మరియు బాధితులు బైండ్ల నరసింహ, మరియు వారి కుటుంబ సభ్యులు మరియు గుడిబండ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీపాత లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భజనలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: సాహిత్య సంగీత సభలో శ్రీ గాయత్రి మహిళా భజన మండలి అధ్యక్షురాలు రచ్చ లక్ష్మీబాయి అధ్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి భజనలు చేయడం జరిగింది . సంగీత సభ నిర్వాహకులు ప్రశంసించి సన్మానం చేసి స్వామీ వారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నం భవాని. వంగరి చంద్రకళ, రచ్చ హేమలత, బత్తిని వినోద, బబ్బురి ధనలక్ష్మి, ఎక్కలదేవీ నీరజ రచ్చ స్వరూప రాణి, ముదిగొండ జ్యోతి, కోట సత్యవాణి, నల్ల ఉమా రాణి, ఎక్కలదేవి కవిత, కైరంకొండ రమాదేవి, కైరం కొండ లక్ష్మి, దండే శశిరేఖ, ఎర్రం ఉమాదేవి, గంజి భాగ్యశ్రీ, తబలా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

